స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 66 : : హైదరాబాద్, శనివారం 11-3-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101359

ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీలు, పురుషులు

హైదరాబాద్, మార్చి 10

ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ పురుష నిష్పత్తి ప్రతి నూరుగురు పురుషులకు 98 స్త్రీల చొప్పున కలదని ఇటీవల సేకరించిన జనాభా లెక్కలు తెలుపుతున్నాయి.

శ్రీకాకుళం జిల్లాలో పురుషులకన్నా స్త్రీల సంఖ్య అధికముగా ఉన్నది. (104 గురు స్త్రీలకు నూరుగురు పురుషుల చొప్పున) హైదరాబాద్ జిల్లాలో ఈ నిష్పత్తి 98 స్త్రీలయితే 100 పురుషులు.

రాష్ట్రంలో మొత్తం పురుషుల సంఖ్య 1,81,75,849 స్త్రీలసంఖ్య 1,78,02,350 అనగా పురుషులు స్త్రీల నిష్పత్తి సగటున 97.96 శాతము కలదు.

సదవకాశము!

హిమాయత్‌నగర్ కాజ్‌వే సమీపమున డా॥ టి. నీలకంఠ్ రాజ్ యాదవ్ బంగ్లా ప్రక్కన హిమాయత్‌నగర్ ఆఫీసర్ల కో-ఆపరేటివ్ కాలనీ వద్ద పురోభివృద్ధిగాంచి అన్ని సౌకర్యములుగల ప్రదేశములో వున్న 820 చ. గ. విశాలమైన ఫ్లాటును 12-3-61 ఆదివారం ఉదయం 10-0 గం॥ వేలం వేయబడును.

సంప్రదింపులకు: బి. పాండురంగం
ఇంటి నెం: 5-9-625, గన్‌పౌండ్రి.
దావూద్ & సన్స్. అక్షనీర్స్
అపుజల్ గంజ్, శాయ్‌బాబా పైన్, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ జనాభా దాదాపు 3కోట్ల 60లక్షలకు పెరుగుదల

నేరాలు స్వల్పంగా తగ్గుదల

1959 వ సంవత్సరపు వార్షికనివేదికలో వెల్లడైన అంశాలు

న్యూఢిల్లీ, మార్చి 10

భారతదేశంలో 1959 లో నేరాల సంఖ్య స్వల్పంగా తగ్గింది ఫిర్యాదు చేయబడిన నేరాలసంఖ్య 1958లో 5,91,967 కాగా 1959 లో 5,82,008కి తగ్గాయి.

ఈ తగ్గుదల ముఖ్యంగా బందిపోటు కేసుల విషయంలో ఎక్కువగా కన్పించింది. బందిపోటు కేసుల సంఖ్య నూటికి 19 వంతులు తగ్గింది. ఆ కేసుల సంఖ్య 4,858 నుంచి 3,774కు తగ్గాయి. 1957 లోని బందిపోటు కేసుల కంటె 1958 లో నూటికి 16.2 వంతులు తగ్గాయి.

దొంగ నోట్ల తయారీ కేసులు కూడా నూటికి 20.2 వంతులు తగ్గాయి. పోతేదొంగతనాలు, ఇండ్లకు కన్నాలువేయడం, ద్రవ్యాపహరణలకు సంబంధించిన కేసులు కూడా లోగడ కంటె తగ్గాయి.

అయితే వ్యక్తులపై అపహరణకు సంబంధించిన కేసులు నూటికి 6.9 వంతులు పెరిగాయి. అట్టి కేసుల సంఖ్య 1959 లో 6,469 కాగా 1958 లో 6,048గా వున్నాయి. కొట్లాటలకు సంబంధించిన నేరాలు నూటికి 8.2 వంతులు ఎక్కువైనాయి. అట్టి నేరాల సంఖ్య 1958 లో 24,942 కాగా 1959లో 26,987గావున్నాయి.

మోసం, హత్యలకు సంబంధించిన నేరాలు వరుసగా 1.8 శాతం, 0.5 శాతం పెరిగాయి. కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ భారత దేశంలోని నేరాల పరిస్థితిని గురించి 1959 వ సంవత్సరానికి తయారు చేసిన నివేదికలో పైసమాచారం తెలియజేయబడింది.

రాష్ట్రాల వారీ వివరాలు

నేరాలు చెప్పుకోదగినంతగా తగ్గిన రాష్ట్రాలు: బీహార్ (5.8 శాతం); బొంబాయి (5.8 శాతం); జమ్ము కాశ్మీర్ (4.6 శాతం); ఆంధ్రప్రదేశ్ (4.1 శాతం).

నేరాలు పెరిగిన రాష్ట్రాలు:— అస్సాం (9.2 శాతం); కేరళ (6.5 శాతం); మైసూరు (2.9 శాతం); మద్రాసు (2.8 శాతం); రాజస్థాన్ (2.2 శాతం);

యూనియన్ ప్రాంతాలలో మణిపూరు, త్రిపురాలలో వరుసగా 31.8 శాతం, 18.6 శాతం పెరిగాయి.

నేరాల సంఖ్య పెరిగిన మూడు పెద్ద నగరాలు:- కాన్పూరు (15.4 శాతం); హైదరాబాదు (7.8 శాతం); బొంబాయి (2.5 శాతం); బెంగుళూరులో (4.7 శాతం); మద్రాసులో (4.4 శాతం); ఢిల్లీలో (4.4 శాతం) తగ్గాయి.

అస్సాంలో నేరాల పెరుగుదలకు అత్యవసర నరుకుల ధరలు విపరీతంగా పెరగడం, వాగనిరోధాలు దురాగతాలు. అత్యధిక సంఖ్యలో కార్మికుల రాకడ కారణాలుగా చెప్పబడుతున్నాయి. మద్రాసులో కూడా అత్యవసర నరుకుల ధరల పెరుగుదల మైసూరులో పంటలు పోవడం కారణాలు. కాన్పూరులో పార్టీ కక్షలు, ఆర్థిక ఒడుదుడుకులు కారణము. హైదరాబాదులో అనేక మంది బాల నేరస్తుల చర్యలు, ఆడపాడడపా నేరాలు చేసే వారివల్ల నేరాలు పెరిగాయి.

అపరిష్కృతంగా వున్న కేసులు

1958 ఆఖరుకు న్యాయస్థానాలలో 1,56,518 కేసులు అపరిష్కృతంగా వుండిపోయాయి. పోలీసు వారి వద్ద దర్యాప్తు పూర్తికాకుండా మిగిలివున్న కేసుల సంఖ్య 56,144.

పోలీసు వారివద్ద నమోదు చేయబడిన 582,008 కేసులలో 5,30,298 కేసులు అబద్ధపు కేసులు, నిలబడని కేసులు, దర్యాప్తు చేయదానికి వీలు కాని కేసులు. 2,64,970 కేసుల విషయంలో నేరారోపణ పత్రాలు దాఖలు చేయబడ్డాయి. 2,22,843 కేసులలో విచారణ పూర్తిఅయింది. అందులో 1,42,967 కేసుల విషయంలో శిక్షలు పడ్డాయి. 79,876 కేసులలో నిందితులు విడుదల చేయబడ్డారు.

నిందితులకు శిక్షలు విధించబడిన కేసుల సంఖ్య ఆఖిలభారత సంఖ్య అయిన 28.4 శాతంకంటె మించివున్న రాష్ట్రాలు. హిమాచల ప్రదేశ్ (49.8 శాతం); ఆంధ్రప్రదేశ్ (48.9.), మద్రాసు (48.0); మైసూరు (33.0); పంజాబ్ (34.9); అండమాన్ నికోబార్ దీవులు (33.6); కేరళ (31.0); మధ్యప్రదేశ్ (29.5), నాగపర్వత ప్రాంతం (29.5).

నగరాలలో మద్రాసు (61.8). బెంగుళూరు (59.1); హైదరాబాదు (45.1) కాన్పూరు (39.8).

మరణించిన పోలీసుల సంఖ్య

తమవిధి నిర్వహణలో 69 మంది పోలీసు ఉద్యోగులు మరణించారు. 1778 మంది గాయపడ్డారు.

.....

రైల్వే అధికారుల నిర్లక్ష్యంపై వాయిదా తీర్మానం

లోకసభలో శ్రీ కోటంరాజు రామారావు మృతిసంఘటనపట్ల సభ్యుల ఆక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 10

ప్రఖ్యాత పత్రికా రచయిత శ్రీ కోటంరాజు రామారావు నిన్న ఉదయం లక్నోకు ప్రయాణం చేస్తూ రైలునుండి క్రిందపడి మరణించిన సంఘటనపై నేడు లోకసభలో పలువురు సభ్యులు వాయిదా తీర్మానం తెచ్చారు.

శ్రీ కోటంరాజు రామారావు ప్రయాణంచేస్తున్న రైలుబోగీ తలుపు తెరచి ఉండగా ఆయన ప్రమాదవశాత్తు క్రిందకు పడిపోయారు. రైలు నాపాలని అలారం గొలుసులాగితే రైలు 80 మైళ్ళ దూరానగల తరువాత స్టేషన్‌లోగాని ఆగలేదు. ఆ ప్రాంతంలో గొలుసులాగడంఎక్కువ అనే ఉద్దేశంతో రైల్వే అధికారులు అలారం గొలుసు పనిచేయకుండా చేశారట. ఆ రైలు వెనుకనే వచ్చిన జనతా ఎక్స్‌ప్రెస్ శ్రీ రామారావు పడిపోయినచోట ఆగి ఆయనశవాన్ని తెచ్చింది.

ఇలా అలారం గొలుసు పనిచేయకుండాచేయడం అధికారులనిర్లక్ష్యమని వాయిదా తీర్మాన ప్రతిపాదకులు అన్నారు.

ఈ తీర్మానాన్ని స్పీకర్ 13వ తేదీ సోమవారానికి కేటాయించారు.

హైద్రాబాదు ఐ ఎన్ టి యు సి అధ్యక్షుని ఎన్నిక

ఈ నెల 18 వ తేదీన

హైదరాబాదు, మార్చి 10

హైదరాబాదు ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్ష ఎన్నికకై ఈ నెల 18 న సమావేశం జరుగుతుంది. సెంట్రల్ ఐ ఎన్.టి.యు.సి. ఆర్గనైజింగ్ సెక్రటరి మెహతా ఈ ఎన్నిక పర్యవేక్షణకై హైదరాబాదు వస్తున్నారు.

హైదరాబాదు ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడ స్థానానికి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఎం. ఎ షకీద్ జి. వెంకటస్వామి ఎం. ఎల్. ఎ పోటీ చేయగలరని తెలుస్తున్నది.

నిర్దుష్టపద్ధతిలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకం అమలు

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని వివరిస్తూ మంత్రి శ్రీ పి. రంగారెడి ప్రసంగం

సమాజాభివృద్ధి కృషికై ప్రభుత్వ ఖర్చు 16.42కోట్లు

హైదరాబాదు, మార్చి 10

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం రాష్ట్రంలో ప్రవేశపెట్టటం జరిగినప్పటికి అది సక్రమ పద్ధతులపై నిర్దుష్టంగా అమలు కావడానికిగల ఆటంకాలు లోపాలు సత్వరమే తొలగించాలని ప్రభుత్వం ఆతురపడుతున్నదనీ ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

ప్రణాళికల మంత్రి శాసనసభలో తన శాఖకు సంబంధించిన ఈ సమాజాభివృద్ధి పథకాలు, జాతీయ విస్తరణ కార్యక్రమం స్థానిక అభ్యుదయ కృషికి చెందిన రూ. 6 కోట్ల 84 లక్షల 19 వేల 8 వందలు రూపాయల పద్దులను ప్రతిపాదించారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానాన్ని అమలు పరచిన తర్వాత సాధించిన అభివృద్ధిని ఆయన సమీక్షించారు. పంచాయతీరాజ్యము ఒక తెరచిన పుస్తకంలాంటిదని దానిని యెవరైనా విమర్శించవచ్చునని మంత్రి శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలో యింతకన్నా ఉదాత్తమైన మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రపంచంలో యే ప్రభుత్వము రూపొందించలేదని ఆయన చెబుతూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానం నిర్వహణలో నలహా యిచ్చేందుకు శ్రీ బల్వంతరాయ్ మెహతా ఆధ్యక్షతన రాష్ట్రస్థాయిలో ఏర్పడిన సంఘం గురించి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రస్తావనను పేర్కొన్నారు.

మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి స్థానిక సంస్థలకు యీ బడ్జెటు లో మామూలుగాయిచ్చే గ్రాంట్లతోపాటు అదనపు గ్రాంట్లను కూడ కేటాయించటంజరిగిందన్నారు. వీటిసహాయంతో ప్రతిజిల్లాకు తనఅభివృద్ధికిఅనువైనప్లానులకు చెందిన బ్లూ ప్రింట్లను తయారు చేసుకోగలవనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పంచాయతీసమితి సభ్యులకు గ్రామసేవికలకు లభింపజేస్తున్న శిక్షణ వల్ల వారిలో అభివృద్ధి కనపడుతున్నదని ఆయన అన్నారు. గడచిన సంవత్సరాలలోరాష్ట్రంలో ఆహారధాన్యాలఉత్పత్తి తృప్తికరంగానే సాగిందనీ రానున్న సంవత్సరాలలో వివిధరంగాలలోవచ్చేపరిణామాలదృష్ట్యా రాష్ట్రములోవ్యవసాయకంగాసాగే ఉత్పత్తి కనీసం 50 శాతం పెరిగితేగాని యెదురయ్యే అవసరాలను తీర్చటం సాధ్యంకాదన్నారు.

వ్యవసాయ రంగానికిచెందిన ఆహార ఉత్పత్తి కార్యక్రమాలలో రైతులు నవ్యపంథానవలంబించు చున్నట్లున్నదానిని విస్తరణకు పంచాయతీ సమితులకు చెందిన అధికారాన ధికారుల్లు జిల్లాకు లెవెల్ నిల్చింది, గ్రామ సహాయకులు కృషి చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

ఇరిగేషన్ అభివృద్ధి విషయంలో మైనర్ యిరిగేషన్ కార్యక్రమం చాలా ప్రాముఖ్యత కలిగివుందని యీ రాష్ట్రంలో యిరిగేషన్ అభివృద్ధి వల్ల లభించే అవకాశాలు సౌకర్యాలు చాలా వున్నాయని యీ పథకం సన్నకారు రైతులకు, భారీయెత్తునభూములను సాగుచేసే రైతులకు ప్రత్యేకించి రూపొందించ బడింది. ఈ పథకం ద్వారా 1960 డిసెంబర్ ఆఖరునాటికి 6.48 లక్షల ఎకరాలు అదనపుభూమిని సాగులోకి తీసుకురావటంతట్టస్థించింది.

మైనర్ యిరిగేషన్ పనుల నిర్వహణ బాధ్యతను రివెన్యూ శాఖనుంచి జిల్లా పరిషత్తులు సమితులు పరం చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఈ నిర్ణయం వచ్చే ఏప్రిల్ 1వతేదీ నుంచి అమలులోకి వస్తుందని ప్రణాళికమంత్రి వెల్లడించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలములో రాష్ట్రమందు విద్యార్థులకు మాధ్యాహ్నికభోజన వసతులు కల్పించే పథకం అమలు పరచుటకు ఆర్థికసహాయంగా 75 లక్షల రూపాయలు ప్రభుత్వంకేటాయించిందన్నారు పంచాయతీ సమితులకు చెందిన పథకాలను ఆమోదించుటలో మంచినీటి సరఫరా పథకానికి మొదటిస్థానము యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన వెల్లడించారు.

1960 డిశంబరు ఆఖరుకు 16.911 మైళ్ళు కచ్చా రోడ్లు నిర్మించబడ్డాయని 1810 సహకార పారిశ్రామిక సంస్థలు 1960 ఏప్రిల్ నాటికి పని ప్రారంభించాయని వీటిలో వున్న కార్మికులకు ఆదర్శశక్తి పెరిగిందని స్థానిక అభ్యుదయ పనులకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లలో రాష్ట్రంయొక్క వాటా 1961-62 లో 35 లక్షలు వుండవచ్చునని శ్రీ పి. రంగారెడ్డి వెల్లడించారు. సమాజవికాసాభివృద్ధి కార్యక్రమంలో యీరాష్ట్రం అన్ని రాష్ట్రములలోకి అగ్రస్థానాన్ని పొందగలిగిందని గత డిశంబరు ఆఖరువాటికి ప్రభుత్వము 16.42 కోట్లు వెచ్చించిందనీ ప్రజలు 6.21 కోట్లు విరాళంగా యిచ్చారని ఆయన వివరించారు.

...—

విద్యార్థి సంఘాలకై నిబంధన లేమీ లేవు

శాసనసభలో విద్యామంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 10

విద్యార్థి సంఘాలకు సంబంధించి యేమీ నియమ నిబంధనలు లేవనినేడు రాష్ట్ర శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు. 1960-61లో తెలంగాణా హైస్కూళ్ళనుండి ఏ విద్యార్థీ బహిష్కరింపబడలేదని కూడా ఆయన చెప్పారు.

బొంబాయిలోని (దాదర్) ఆంధ్ర అసోసియేషన్ హైస్కూలు నుండి గ్రాంట్లకై దరఖాస్తులేమైనావచ్చినదా, గ్రాంట్లు ఇచ్చారా అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నించగా విద్యామంత్రి లేదని జవాబిచ్చారు.

కామన్ వెల్తులో దక్షిణాఫ్రికా

ఉనికి ఖాయమేనట

లండన్, మార్చి 10

కామన్ వెల్తులో దక్షిణాఫ్రికా రిపబ్లిక్ ఉండటం ఖాయమని ఈ అంశం గత సోమవారమే తేలిపోయిందని తెలుస్తున్నది.

వచ్చే సోమవారం 12 కామన్ వెల్తు దేశాల ప్రధానులు సమావేశమై ఈ అంశాన్ని పరిశీలించగలరని అప్పుడు దక్షిణాఫ్రికా రిపబ్లిక్ విధానాన్ని కొందరు తీవ్రంగా విమర్శించినా కామన్వెల్తులోదక్షిణాఫ్రికా ఉనికికి ఎవరూ అభ్యంతరం చెప్పరని భావింప బడుచున్నది.

అసెంబ్లీ కమిటీల ఎన్నికల తేదీలు

హైదరాబాదు, మార్చి 10

శాసన సభకు చెందిన వివిధ సంఘాలకు సభ్యులను ఎన్నుకొనుటకు నేడు రాష్ట్రఅసెంబ్లీలో స్పీకర్ శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు తేదీలను నిర్ణయించారు.

పబ్లిక్ అకౌంట్సు కమిటీకి చెందిన 18 సభ్యులను ఎన్నుకొనుటకు మార్చి 15వ తేదీ నిర్ణయించ బడింది. ఈ కమిటీకి శాసన మండలి 6గురు సభ్యులను నియమిస్తుంది.

ఎస్టిమేట్ల కమిటీకి చెందిన 18మంది సభ్యుల ఎన్నిక యీనెల 18న జరుపుటకు నిశ్చయించ బడింది. ఈ కమిటీకి కూడా 6 గురు సభ్యులను శాసన మండలి నామినేట్ చేస్తుంది. అసెంబ్లీ హక్కుల సంఘమునకు చెందిన 15 మంది సభ్యుల ఎన్నిక మార్చి 14న జరుగుతుంది.

రాష్ట్ర బడ్జెట్ వెల్లడిపై స్పీకర్ రూలింగ్

ఆర్థిక మంత్రి నుండి సమాచారం కొరకు నిరీక్షణ

హైదరాబాదు, మార్చి 10

రాష్ట్రంలోపలనుండి వెలువడే పత్రికలకు 1961-62 బడ్జెట్ ప్రతుల ముందుగా అందచేసిన విషయమై పూర్తి వివరాల ఇవ్వవలసినదిగా స్పీకర్ శ్రీ ఎ. కాళేశ్వరరావు ఆర్థిక మంత్రిని కోరారు. తమకు ఆర్థిక మంత్రి పూర్తి సమాచారాన్ని అందచేసిన మీదట బడ్జెట్ ప్రసంగం వివరాలు ముందుగా వెల్లడి అవడంపై ప్రతిపాదించబడిన ప్రివిలేజ్ తీర్మానంపై తమ రూలింగ్‌ను ఇవ్వగలమన్నారు. పూర్వ నిర్ణయాన్ని అనుసరించి స్పీకర్ నిన్న తమ నిర్ణయాన్ని వెల్లడించవలసి ఉండెను.

.....

కాచిగూడా- ఖండ్వాల మధ్య త్రూ బోగీ

బొంబాయి, మార్చి 10

ఇటీవల ప్రారంభింపబడిన ఖండ్వా-హింగోలీ మీటర్ గేజ్ రైల్వే లింక్ సౌకర్యం మూలముగా ఏప్రిల్ 1 నుండి కాచిగూడా (హైదరాబాద్) ఖండ్వాల మధ్య త్రూ మీటర్ గేజ్ బోగీ ఏర్పాటు చేయబడుతున్నది.

ఈ త్రూ బోగీ ఖండ్వానుండి 581 డౌన్ ప్యాసింజరులో ఉదయం 9 గంటలకు బయలు దేరి ఆకోలాకు సాయంత్రం 4-5 లకు చేరుతుంది, పూర్నాకు అబోగి రాత్రి 1-45 లకు చేరుతుంది. అక్కడినుండి 552 అప్ గోదావరీ వాలీ ఎక్స్‌ప్రెస్‌కు కలుపబడి పూర్నానుండి 4-10 లకు బయలుదేరి 12-05 లకు కాచిగూడా చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ త్రూ బోగీ కాచిగూడానుండి గోదావరీ వాలీ ఎక్స్‌ప్రెస్‌లో సాయంత్రం 5-15 లకు బయలుదేరి పూర్నాకు రాత్రి 12-50 లకు చేరి 582 అప్ ప్యాసింజెర్ ద్వారా ఖండ్వాకు మర్నాడు సాయంత్రం 7-15 లకు చేరుతుంది.

కాంగోకు భారత సైనికుల పంపుతుండటంపై విమర్శ

కొత్తఢిల్లీ, మార్చి 10

కాంగోకు భారతీయ సైనికుల మూడువేల మందిని పంపనిర్ణయించడం విజ్ఞతతో కూడుకున్న పని కాదని ప్రభుత్వం ఈ విషయమై పార్లమెంటును ముందుగా సంప్రదించి వుండవలసినదని అఖిల భారత హిందూ మహాసభాధ్యక్షులు వి. జి. దేశ్‌పాండే అభిప్రాయ పడినారు.

చైనానుండి మన ఉత్తర సరిహద్దులకు ప్రమాదముండగా మనం పోరాటకై సైనికులకాంగోకు పంపుతున్నామని పోయిన తడవ కొరియాకు భారతీయ పటాలాల పంపిన ఫలితంగా పాకిస్తాన్‌తో అమెరికా సైనిక ఒప్పందం చేసుకున్నదని కమ్యూనిస్టులతో మన స్నేహం హిమాలయ సరిహద్దులో దురాక్రమణ ఫలితాన్ని ఇచ్చినదని వీరన్నారు.

ఒక దశాబ్దంలోగా 15.63 శాతం అభివృద్ధి

జనసాంద్రత, అక్షరాస్యతలలో హైదరాబాదుకు అగ్రస్థానం, ఆదిలాబాద్‌కు కనిష్ఠస్థానం

హైదరాబాదు, మార్చి 10

1961 మార్చిఒకటవ తేదీతో ముగిసిన జనాభా లెక్కల అనుసరించి ఆంధ్రప్రదేశ్ జనాభా 35,977,999. ఇది 1951లోగల రాష్ట్ర జనాభా కన్నా 15 63 శాతముఅధికము అనగాసాలుకు 1.5 శాతం జనాభా పెరిగినది.

పై వివరాలు తాత్కాలికమైనవి. ఇటీవలి జనాభా సేకరణ వివరాలను ప్రథమంగా ప్రకటించిన రాష్ట్రము మనదేను. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి చదరపు మైలుకు సగటున 339 మంది చొప్పున జనాభా కలదు. ఈ జనాభా ఒత్తిడి హైదరాబాదు జిల్లాలో అధికము ఇక్కడ చదరపు మైలుకు 1054 కాగా ఆదిలాబాదు జిల్లాలో చదరపు మైలుకు 162 మాత్రమే. ఆంధ్రప్రదేశ్‌లోఇరువదిజిల్లాలున్నాయి వీనివైశాల్యము మొత్తము 106052 చదరపు మైళ్ళు.

మన రాష్ట్రములో 1951 సెన్సస్ ప్రకారము 16.6 శాతం అక్షరాస్యత ఉండగా అది ఇప్పుడు 20 81 శాతమైనది. అనగా 4.21 శాతం అక్షరాస్యత పెరిగినది. అక్షరాస్యులు ప్రతి వెయ్యిమందికి 208. దీనిని మరో విధముగా చెప్పాలంటే ప్రతివెయ్యిమంది పురుషులకు 297 మంది ప్రతి వెయ్యి మంది స్త్రీలలో 118 మంది అక్షరాస్యులు. హైదరాబాదు జిల్లాలో అక్షరాస్యులసంఖ్య అధికముగా ఉన్నది. ప్రతివెయ్యిమందికి ఇక్కడ 341మంది అక్షరాస్యులు, ఆదిలాబాదు జిల్లాలో ప్రతివెయ్యిమందికి 115 మాత్రమే. (ఆంధ్రప్రదేశు నిర్మాణము 1951 తర్వాత సేకరిగినదని గమనింపవలెను),

ఈ అంకెలన్నియు తాత్కాలికములే అయినా జనాభా లెక్కల సరిచూచినను వీనిలో గొప్పతేడా ఏమీ రాదని భావింప వగును.

1931 మార్చి మొదటి తేదీ నాటికి మనరాష్ట్రపు ఇరువది జిల్లాలు కలుపుకొని జనాభా వివరాలు యిలా ఉన్నాయి:-

పూర్తిరాష్ట్రం జనాభా 35977999 అనగా దాదాపు 360 లక్షలు పురుషులు. 18175849 స్త్రీలు 17802350. 1951–1961 దశాబ్దంలో 15 63 శాతం లేక సాలీనా 1.50 శాతం పెరిగినది. 1951లో రాష్ట్ర జనాభా 31115259. 1951 నుండి 1961 లోగా ఖమ్మం జిల్లాలో జనాభా పెరుగుదల రేటు 30 84శాతం పెరిగింది. మహబూబ్‌నగరం జిల్లాలో జనాభా పెరుగుదల 9.92 శాతం మాత్రమే. రాష్ట్రంలో ప్రతిమార్గురు పురుషులకు 98 మంది స్త్రీలున్నారు. శ్రీకాకుళం జిల్లాలో 104గురుస్త్రీలకు 100 పురుషులు కలరు. హైదరాబాదు జిల్లాలో 98 స్త్రీలకు 100 పురుషులు కలరు.

చచ్చిబ్రతికిన మనిషి?

రాష్ట్ర శాసన సభలో ప్రస్తావన

హైదరాబాదు, మార్చి 10

నాగర కర్నూలు తాలూకాలోని ఒక గ్రామంలోని గుడిసెలో సగం కాలిన శవం ఒకటి దొరికింది. దానిపై పోలీసులు ఆచనిపోయిన వ్యక్తి పెద్ద కృష్ణారెడ్డిఅను కాంగ్రెసు వాదియనిఆతన్ని హత్యచేశారని ఆరుగురు కమ్యూనిస్టు కార్యకర్తలపై కేసు పెట్టి అరెస్టు చేశారు.

కాని కోర్టులో ఒకరోజు పెద్ద కృష్ణారెడ్డి హాజరయి తాను చనిపోలేదని ఋజువు పరచుకున్నారు. ఇంతకూ చనిపోయిన వ్యక్తిఎవరో తెలియరాలేదు. కొందరు కాంగ్రెసు వాదులు కమ్యూనిస్టుల పీడించడానికి ఈ కేసు సృష్టింపచేశారని రాష్ట్ర శాసనసభలో శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నించగా ఇది సత్యంకాదని ప్రభుత్వం ఈ కేసును దర్యాప్తు చేసిపి పోలీసులపై తగు చర్య తీసుకోగలరని హోం మంత్రి శ్రీ ఎమ్. నరసింగరావుగారు తెలిపారు. ఎ. ఎన్. స్.

సహకార సంఘాల్లో విభేదాలు; గ్రూపులు

ప్రజాస్వామ్య వ్యవస్థలో అవిలంఘ్యమని శ్రీ చంద్రమౌళి: సహకారశాఖ పద్దుల ఆమోదం

హైదరాబాదు, మార్చి 10

ఇతర ప్రజాస్వామ్య సంస్థల్లో వలె సహకార సంఘాల్లో కూడా ముఠాలు, విదాభేదాలు ఉన్నాయని ప్రజాస్వామ్య వ్యవస్థలో యివి అవిలంఘ్యాలనీ నేడు శాసనసభలో సహకార మంత్రి శ్రీ కబూరి చంద్రమౌళి అన్నారు.

సహకార సంఘాల ఏర్పాటునకు సౌకర్యాలు కూర్చుతూ ప్రభుత్వం సహకార బిల్లులో అవకాశాలు కల్పించడానికి తలపెట్టినట్లు కూడా ఆయన అన్నారు.

నేడు రాష్ట్ర శాసన సభలో అన్నికోత తీర్మానాలూ వీగిపోయి సహకార శాఖ పద్దులో ఆమోదింపబడ్డాయి. మూడు కోతతీర్మానాలపై ఓటింగ్‌ను ప్రతిపక్షం కోరింది; అవి ఓడింప బడ్డాయి.

సహకార సంఘాలకు సభ్యులనామినేషన్లు చెల్లనేరవంటూ యిటీవల హైకోర్టు కావించిన తీర్పును మంత్రి తన సమాధాన ప్రసంగంలో ప్రస్తావించినప్పుడు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ప్రభుత్వపక్ష సభ్యులమధ్యవాగ్వాదం చెలరేగింది. కొంత సేపటికి ప్రశాంతస్థితి సాధించబడిన పిమ్మట మంత్రి తన జవాబు ప్రసంగాన్ని కొనసాగించారు.

తనకు హైకోర్టు తీర్పుప్రతి ఇంకా చేరలేదనీ అందువల్ల ఎవరైనా తొలగించినా, చేర్చినాబాధ్యత నిర్ధారించేదుకు అవకాశం లేదని మంత్రి అన్నారు.

పద్దులపై చర్చను ముగింపుచేస్తూ శ్రీ పి. సత్యనారాయణ (కమ్యూ) సహకారసంఘాల్ని కొందరు వ్యక్తులు ప్రయోజనాలకు, కాంగ్రెసు ప్రయోజనాలకు నాడుకుంటున్నారని ఆరోపించారు. అధికార దుర్వినియోగానికి దారి తీస్తున్నదంటూ సహకార సంఘాలకు సభ్యుల్ని నామినేటుచేసే పద్ధతి నాయన విమర్శించారు. సహకార సంస్థల వివాదాలను విచారించేందుకు రాష్ట్ర స్థాయిలో ఒక ట్రిబ్యునల్ అవసరమన్నారు.

సహకార చట్టాన్ని త్వరలో సవరించాలని పలువురు కోరారు. ప్రతి జిల్లాలోను పైలట్ పథకంగా సహకార సేద్యాన్ని అమలు సరచాలని కొందరు సూచించారు.

...—

హైదరాబాదు మహిళా విద్యా సంఘం

వార్షిక సమావేశము

హైదరాబాదు, మార్చి 10

రాజా బహద్దర్ వెంకట రామారెడ్డి మహిళా కళాశాల, నారాయణగూడెం, ఆవరణలో హైదరాబాదు మహిళా సంఘ వార్షిక సమావేశము ఖాన్ బహద్దర్ జి. బి. తారాపూర్‌వాలా నిజాం చారిటీస్ ట్రస్టు ఫండ్ సలహాదారునిఅధ్యక్షతన నిన్నజరిగింది. సంఘ కార్యదర్శిశ్రీఎల్. ఎస్. నారాయణరావు 31 మార్చి 1960 తో అంతమైన వార్షిక నివేదికను చదివారు. దానిలో విద్యార్థినుల సంఖ్యా వివరములు ఈ విధముగా చూపబడినవి.

కాలేజి: (1959—60). ప్రియూనివర్సిటీ క్లాసు 133, మొదటి సంవత్సర డిగ్రి క్లాసు 154, రెండవ సంవత్సర డిగ్రి క్లాసు 89, మూడవ సంవత్సర డిగ్రి క్లాసు 58. మొత్తం 434. హైస్కూలు సెక్షన్: హైస్కూలు 712. మిడిల్ స్కూల్ 67, ప్రైమరీ స్కూలు 674, కిండర్ గార్డెన్ 22. మొత్తం 2,175.

కాలేజీఆదాయము రు.5,51,804లో వివిధవ్యయపద్దులుపోగా రు.1,55,164 నిలువల రూపములో నున్నట్లును, హైస్కూలుఆదాయము రు.5,95,508లో వివిధవ్యయపద్దులుపోగా రు 1,51,54) నిలువల రూపములో నున్నట్లునూ తెలియుచున్నది.

ఒక డజనుమంది విద్యార్థినుల కలిసికొనయూపిరితీసుకుండినఒక(ప్రైమరీ) స్కూలు ఇట్టి ప్రచండసంస్థగా రూపొందుట దానిని చేపట్టిన మహామహుల అవిరళ కృషి ఫలితమేనన్నారు.

కార్యదర్శి తమ నివేదికను ముగించుచూ, అధ్యక్షులు ఈ నివేదికను సమీక్షించుచూ సంస్థ కార్యకలాపాలను మెచ్చుకొన్నారు. ఈ సమావేశములో అనివార్య కారణముల చేతను సకీయణి లేకుండుటకు విచాంచారు. పరీక్షల ఫలితములో ఆర్థిక పరిస్థితులుతృప్తికరముగానున్నవన్నారు. కేవలము ప్రభుత్వమును విమర్శించుటకు పూనుకోక, అవసరమువచ్చినపుడెల్ల ప్రజాసహాయముకూ సంపాదించినందుకు సంతోషమును వెలిబుచ్చారు. బహుళార్థ సాధక తరగతుల స్థాపించుటలోనేమి, షెడ్యూల్డు జాతివారికి సహాయము చేయుటలోనేమి జరిగిన కృషిని ప్రశంసించారు. యూనివర్సిటీ గ్రాంట్సు కమిటీనుండి ఈ సంస్థ తగు ఆర్థిక సహాయము పొందగలదని ఆశించారు. నిజాం ట్రస్టు ఫండునుండి తమ చేతనైనంత సహాయము చేస్తామన్నారు. శ్రీ మాదిరెడ్డి హనుమంతరావుగారి వందనములతో సభ ముగిసింది. శ్రీ గోవింద వల్లభ పంత్ విద్యానిలయ సూచనమున విశోద కార్యక్రమము రద్దుచేయబడ్డది.

(స్వ.వి)

శ్రీశైల జలవిద్యుత్ ప్రాజెక్టు ఆవశ్యకత

తృతీయప్రణాళికలో చేర్చాలని అభ్యర్థన

కర్నూలు, మార్చి 10

"తృతీయప్రణాళికలో శ్రీశైల జలవిద్యుత్ ప్రాజెక్టును చేర్చకపోవడము దురదృష్టకరమని" కర్నూలు జిల్లా కాంగ్రెస్ సంఘసభ్యుడు శ్రీ ఆర్.వి. శేషాద్రి పత్రికాప్రకటన చేశారు.

శ్రీ శేషాద్రి ఇంకా ఇలా వ్రాస్తున్నారు:

"భారతప్రభుత్వము 1960-61లో ప్రాథమికపనులు ప్రారంభించుటకు ఏడు విద్యుత్‌పథకాలను 8,85,400 కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసే పథకాలనుతృతీయప్రణాళికలోమద్రాసు, కేరళ, గుజరాత్, మహారాష్ట్ర, అస్సాం, బీహార్ రాష్ట్రాలలోని విద్యుత్ ఉత్పత్తికి కేటాయించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైల జలవిద్యుత్ ప్రాజెక్టును చేర్చకపోవడము మన దురదృష్టము.

మనరాష్ట్రము గత రెండుసంవత్సరాలుగా కేంద్రప్రభుత్వానికి ప్లానింగ్ కమీషన్‌కు మొర పెట్టుకొన్నప్పటికీ లెక్కచేయకపోవడము శోచనీయము అయితే మనప్రభుత్వము ఈబడ్జెట్‌లో శ్రీశైల జలవిద్యుచ్ఛక్తి ప్రాథమిక పనులకోసరం. 15 లక్షలు కేటాయించారు. ఏడుపథకాలలో శ్రీశైల ప్రాజెక్టును చేర్చనందున ప్రజలు చాల ఆందోళనపడుచున్నారు.

ఆంధ్రరాష్ట్రము ఆహారధాన్యాల ఉత్పత్తిలో అగ్రస్థానమని కేంద్రానికి తెలిసికూడా ఆంధ్ర రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణానికి శీతకన్ను వేయడము న్యాయముకాదు. రాష్ట్ర ప్రభుత్వము, శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానించి తృతీయప్రణాళిక ప్రథమదశలో ప్రారంభం అయ్యేలాగా చూడాలి.

ఎలాగైనా సంపాదించుకోవచ్చునని ఊహాగానాలతో మనబడ్జెట్‌లో ధనాన్ని కేటాయించుకొని ప్రారంభపనులు ప్రారంభించిన తర్వాత కేంద్రప్రభుత్వము ప్రాజెక్టునిర్మాణానికి వ్యతిరేకించినప్పుడు మనడబ్బు "బూడిదలో పోసిన పన్నీరు"లాగా అవుతుంది.

కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పి.డబ్ల్యు.డి. మంత్రిని ప్లానింగ్‌కమీషన్‌కు రాయబారిగా పంపి శ్రీశైల, పంకధార, పోచంపాడు ప్రాజెక్టులు తృతీయప్రణాళిక ప్రథమదశలోనే నిర్మించేలాగా చూడాలి".

...—

మంగోలియా-ఇండియా స్నేహసంబంధాలు

సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 10

భారత రిపబ్లిక్, మంగోలియా రిపబ్లిక్ నిన్నఒక సాంస్కృతిక ఒడంబడికపై అధికార రీత్యా సంతకాలు చేశాయి. విజ్ఞానశాస్త్రం, విద్య, సాంస్కృతిక రంగాలలో ఉభయ దేశాల స్నేహ సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకుని పరస్పరం సహకరించడానికి యీఒడంబడిక చేసుకోబడింది.

భారత దేశంలోని మంగోలియా రిపబ్లిక్ రాయబారి శ్రీమంగాలిస్ డూగర్ సురెన్ తమదేశం తరపునా, భారత ప్రభుత్వవైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ భారతదేశం తరపునా ఆఒప్పందంపై సంతకాలు చేశారు. ఈఒడంబడిక ఐదు సంవత్సరాలపాటు, ఆతర్వాత ఉభయులలో ఎవరైనా ఆరునెలలువ్రాత పూర్వకమైన నోటీసులు ఇచ్చేవరకూ అమలులో వుంటుంది. ఉభయ దేశాలు యీ ఒడంబడిక అమోదపత్రాలను పరస్పరం అందచేసుకున్న తక్షణం ఈ ఒడంబడిక అమలులోకి వస్తుంది. సాంస్కృతిక, వైజ్ఞానిక, కళావిషయక, విద్య, ఆరోగ్య, క్రీడల రంగాలలో ఉభయ దేశాల ప్రభుత్వాలు పరస్పరం సహకరించి వాటినిఅభివృద్ధి చేయడానికి కృషిచేస్తాయి. సాధ్యమైనంతవరకూ సాంస్కృతిక సంస్థలను కూడా నెలకొల్పుతారు. విశ్వవిద్యాలయ డిగ్రీలను, డిప్లొమాలను, యోగ్యతా పత్రాలను పరస్పరము గుర్తించడానికి కూడా అంగీకరించబడింది.

Dr. S. M. LUQMAN
డా॥ ఎస్.ఎం.లుఖ్మాన్
శాస్త్ర సమ్మతమైన, ఖచ్చితమైన కంటి చికిత్సకు, ఇతర కంటి అవసరాలను తీర్చుటకు ఆంధ్రప్రదేశ్‌లో సుప్రసిద్ధులు.
జనతా ఆప్టీషియన్స్
ప్రొప్రైటర్: ఎస్ ఎం. లుఖ్మాన్
నిజామాహిరోడ్, ఫోన్: 6141
వారితో సంప్రదించండి.
శాఖ: పాత ప్రదర్శనశాల, సుల్తాన్‌బజార్, హైదరాబాద్. ఫోన్ నెం: 6277.

శార్వరి సం॥ ఫాల్గుణ బ॥ నవమి
సా. 5-31 మూల వ. 2-5
ప.వ. 12-34 మొ: 2-5 వరకు
రా. వ. 11-1 మొ:12-30 వరకు
(శాలివాహన శకము: 20-12-1882)
11-3-1961 శనివారము

"కాంచి యతనితో నేం
బుత్తెంచితినని చెప్పు మతం
డతి ప్రీతుండై కాంచన
మును రత్నంబులు నంచి
తుఁగాఁజేసి యిచ్చునప్పుడ
నీకున్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 35280
11 మార్చి 1961
శని వారము

ఆంధ్ర ప్రదేశ్ విద్యా సమస్యలు

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో విద్యాశాఖ పద్దు మీద జరిగిన చర్చ సందర్భమున సభ్యులు గావించిన ప్రసంగాలకు సమాధానము నిచ్చుచు విద్యామంత్రిగారు కొన్నిముఖ్యమైన విషయాలను తెలిపియున్నారు. ఇందులోప్రైవేటు పాఠశాలలలోని ఉపాధ్యాయులకు పెన్షన్ అవకాశము లభింపజేయుఉద్దేశమును విద్యామంత్రిగారు వెల్లడిచేసి యున్నారు. ప్రైవేటు పాఠశాలలలోని ఉపాధ్యాయుల పరిస్థితి మిక్కిలిదయనీయమై యున్నది. కొద్ది వేతనాలతో కుటుంబ భారాలతో జీవితయాత్రలను యీ ఉపాధ్యాయులు గావించుచున్నారు. ఈ పరిస్థితులలో జీవిత మంతయును కష్టపడి పనిజేసి శక్తి యుడిగిన తరువాత జీవనోపాధికి యేదో కొంత ఆధారము ఉండుట మిక్కిలి అవసరము. అందుచేత ప్రభుత్వ పాఠశాలలలోని ఉపాధ్యాయులకువలెనే, ప్రైవేటు పాఠశాలలలోని ఉపాధ్యాయులకు గూడ పెన్షన్ అవకాశము లభించుట మిక్కిలి అవశ్యకమని వేరుగా చెప్పవలసిన అవసరము లేదు. కొంత భాగమును కేంద్రప్రభుత్వము భరించినచో పెన్షన్ పథకమును ప్రవేశపెట్టుటకు రాష్ట్ర ప్రభుత్వము సిద్ధముగా నున్నదని విద్యామంత్రి గారు వెల్లడిచేసినారు. కేంద్ర విద్యాశాఖ యీ వ్యవహారమును మిక్కిలి సానుభూతితో పరిశీలించి, తగుసహాయము చేయగలదని ఆశించుచున్నాము. రాష్ట్ర ప్రభుత్వము తన పలుకుబడిని వినియోగించి కేంద్ర ప్రభుత్వ సహకారమును సంపాదించగలదని ఆశించుచున్నాము.

మూడవ ప్రణాళిక యందు ఉన్నత పాఠశాలల నన్నింటిని హైయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చుటకు నిశ్చయించినామని విద్యామంత్రిగారు వెల్లడిచేసియున్నారు. హైయ్యర్ సెకండరీ పాఠశాలలకు కావలసిన సాధనసామగ్రితో పాటు, సరియైన యోగ్యతగల ఉపాధ్యాయులు మిక్కిలి అవశ్యకము. ప్రస్తుతము హైయ్యర్ సెకండరీ పాఠశాలలలో యీలోటు స్పష్టముగా కనుపించుచున్నది. అందుచేత మూడవ ప్రణాళికలో యీలోటును పూర్తిగా నివారించుట జరుగగలదని ఆశించుచున్నాము. మూడవ ప్రణాళికలో ఆరు మరియు పదకొండు సంవత్సరాల మధ్య వయసుగల బాలబాలికలకు నిర్బంధముగాను, ఉచితముగాను విద్యాబోధన యేర్పాటులు జరుగగలవని తెలుసుకొనుటకు సంతసించుచున్నాము. ప్రాథమిక దశలో సమర్థులైన ఉపాధ్యాయులు మిక్కిలి అవసరము. అందుచేత విద్యాశాఖ యీ విషయమై ప్రత్యేక శ్రద్ధను తీసికొనగలదని ఆశించుచున్నాము.

అఖిలభారత సాంకేతికవిద్యా సంఘము యొక్క దక్షిణభారత కమిటి గా వించిన నిర్ణయము ప్రకారము రాబోవు విద్యాసంవత్సరమున మూడు పాలిటెక్నికులు స్థాపించుటకు నిశ్చయించబడినది. ఇందులోహైదరాబాదులోను, కాకినాడలోను బాలికల కొరకు రెండు పాలిటెక్నికులు మరియు శ్రీకాకుళములో ఒక పాలిటెక్నిక్ యేర్పాటు జేయుటకు నిశ్చయించబడినది. సాంకేతిక విద్యా వ్యాప్తి యీనాడు మనకు మిక్కిలి అవసరమై యున్నది. అందుచేత యీ మూడు పాలిటెక్నిక్ సంస్థల స్థాపన హర్షించదగినది. శ్రీకాకుళములో పాలిటెక్నిక్ స్థాపన ఫలితముగా ఆంధ్రజిల్లాలన్నింటికీ పాలిటెక్నికుల సదుపాయము లభించగలదు. ఇదేవిధముగా తెలంగాణ జిల్లాలకు గూడ అన్నింటికీ పాలిటెక్నికుల సౌకర్యము లభించవలసి యుండును. మూడవప్రణాళికలో తెలంగాణలోని ప్రతి జిల్లాయందు కనీసము ఒక పాలిటెక్నిక్ సంస్థయైనను స్థాపితము కావలసి యుండును. ఇందుకు కావలసిన యేర్పాటు మూడవ ప్రణాళికలో చేయబడినదని విద్యామంత్రిగారు ప్రకటించుట సంతోషకరమైన సంగతి.

చర్చలో పాల్గొనిన సభ్యులు గావించిన సూచనలు గమనించదగి యున్నవి. అన్ని అనుబంధ కళాశాలల యందు గ్రాంట్సు కమిషన్ నిర్ణయించిన వేతనాలను యిచ్చుట జరుగవలెననియు సాంకేతిక విద్యా సౌకర్యాలు పెంచవలసి యుండుననియు, అన్ని సెకండరీ పాఠశాలలలో ఒకే విధమైన పాఠ్యగ్రంథాలు ప్రవేశపెట్టవలెననియు సభ్యులు సూచించి యున్నారు. విద్యాశాఖ యీ సూచనలను గమనించి అమలు చేయగలదని ఆశించుచున్నాము. విద్యాప్రమాణాలను పెంచవలసిన ఆవశ్యకత యీనాడు యెంతయో కలదు. ఇందుకు సమర్థులైన ఉపాధ్యాయులతో పాటు ప్రాథమిక పాఠశాలల మీదను, సెకండరీ పాఠశాలల మీదను పర్యవేక్షణ యేర్పాటులనుగూడ పెంచవలసి యుండును. విద్యాశాఖ యీ విషయమై తగు యేర్పాటులు చేయగలదని ఆశించుచున్నాము.

— —

పంత్ నిర్యాణానికి సి'బాద్ డి. సి. సి. సంతాపం

సికింద్రాబాద్, మార్చి 10

పండిత గోవింద వల్లభ పంత్ మృతికి, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సంతాపం తెలుపుతూ, నిన్న జరిగిన సమావేశంలో సానుభూతి తీర్మానం చేశారు. సమావేశానికి శ్రీ అన్నం విశ్వనాథరావు అధ్యక్షత వహించారు.

మండల కాంగ్రెసు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశానికి హాజరైనారు.

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, శ్రీ వేదప్రకాశ్ దుపాత్, శాసన సభ్యులు శ్రీ కె.ఎస్. నారాయణ్, శ్రీ కె. వి. ముత్యాలరావు, శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకారత సమావేశంలో ప్రసంగించారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో నిరాయుధీకరణపై చర్చ

కమ్యూనిస్టుచైనాపాల్గొనవాల్సిన అవసరంపై పలువురి వాదన

లండన్, మార్చి 10

కామన్వెల్తు ప్రధానుల సమావేశములో నిన్న ప్రపంచ నిరాయుధీకరణ సమస్య చర్చింపబడి ఒకస్థాయిలో ప్రాచ్య పాశ్చాత్య నిరాయుధీకరణ చర్చల్లో కమ్యూనిస్టు చైనాకు స్థానం కల్పించాలని పలువురు కోరినట్లు తెలుస్తున్నది.

ప్రపంచనిరాయుధీకరణ సమస్యపై చర్చను నిన్న బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్ల్‌ఆఫ్ హోం ప్రారంభించాడు. కెనడా, ఇండియా, పాకిస్తాన్, న్యూజీల్యాండ్, మలయా, దక్షిణాఫ్రికాల ప్రధానులు కూడా చర్చల్లో పాల్గొన్నారు. రష్యా, కమ్యూనిస్టేతర రాజ్యాలమధ్య సాగే నిరాయుధీకరణ చర్చల్లో కమ్యూనిస్టుచైనా లేనిదే ఫలితం ఉండబోదని యీచర్చల్లో పలువురు అభిప్రాయము వ్యక్తము చేశారట.

అణ్వస్త్ర నిషేధం కూడా చర్చాంశాల్లో ఉన్నది.

"నిష్పాక్షిక విమర్శకుడు"

హైదరాబాద్, మార్చి 10

సుప్రసిద్ధ జర్నలిస్టు, నిష్పాక్షిక విమర్శకుడు, అమృత హృదయుడు, శ్రీ కోటంరాజు రామారావుగారి మరణంపట్ల శ్రీ ప్రకాశ చంద్ర శతవధి తమ సంతాపాన్ని వెల్లడిస్తూ ఇలా వ్రాస్తున్నారు:

"శ్రీరావుగారు ఆంధ్రకేసరి సంపాదకత్వమున వెలువడిన "స్వరాజ్య సంపాదకులుగా""నేషనల్ హెరాల్డు" "స్వతంత్ర" పత్రికల సంపాదకులుగా-నిర్భీతితో నిష్పాక్షికమైన విమర్శలు జేసి, స్వాతంత్ర్యోద్యమానికి యెంతగానో దోహదము చేసిన మహనీయుడు. నిఖిల భారతమునందు ననూ-జర్నలిజానికి నిండు తనమును, ప్రతిష్ఠను చేకూర్చిన మహావ్యక్తి. అట్టి మహనీయుని అస్తమయంవలన ఆంధ్రమాత ఒక సుపుత్రుని గోల్పోయినది. భారత పత్రికా సంపాదికులలో ఒక అడిముత్యమును రాలిపోయినది. పరమేశ్వరుడు ఆయనఆత్మకు శాంతిని ప్రసాదించుగాక!"

...—

సంస్కృత పండితుల సన్మానసభ

హైదరాబాద్, మార్చి 10

గుంటూరులో ఫిబ్రవరి 15, 16 తేదీల్లో జరిగిన శ్రీ శాస్త్రికృష్ణాచార్య సంస్కృత సామ్రాజ్య పట్టాభిషేకోత్సవాల సందర్భంగా శిరోమణి శ్రీమాన్ చలమచర్ల రంగాచార్యులు, శిరోమణి శ్రీకవ్వగంటుల లక్ష్మణశాస్త్రి "బ్రాహ్మీ భూషణ"బిరుదులతోసన్మానింపబడ్డారు.

ఇందుకు సంతోషం వెల్లడిస్తూ గత ఆదివారంనాడు ఉపాధ్యాయ పండిత పరిషత్తు, కృష్ణదేవరాయభాషానిలయాల అధ్యాయాన శాసనమండలిఅధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. పరిషత్తుఅధ్యక్షుడు శ్రీ కె. నటరాజశర్మ స్వాగతమిచ్చారు. శ్రీ ఎం. లక్ష్మీకాంతం, శ్రీటి.వెంకటేశ్వరశర్మ పద్యాలు చదివారు. శ్రీయుతులు వేంకటేశ్వర్లు, పెదవలి లింగయ్యశాస్త్రి, అమరం రాజేశ్వరశర్మ, గరికపాటి లక్ష్మీకాంతయ్య కూడా ప్రసంగించారు.

మటాడి యుద్ధంపై విచారణ

జరిగిన పిమ్మటనే సమితిసేనల పునః ప్రవేశమని కాంగో ప్రధాని

న్యూయార్క్, మార్చి 10

మటాడిలో ఐక్యరాజ్య సమితి సేనలకు కాంగో సేనలకు యుద్ధం జరుగవలసి వచ్చిన కారణాలను గురించి ముందు విచారణ జరిగిన తరువాతనే తిరిగి సమితి సేనలు మటాడికి చేరుకొనే సమస్య ఉత్పన్నమౌతుందని కాంగో తాత్కాలిక ప్రధాని నిన్న డిమాండుచేశారు.

ఈ విషయాన్ని కాంగోలోని సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ తెలియజేశాడు.

— —

సమితిలో కమ్యూనిస్టు చైనాకు స్థానం

కల్పిస్తే తీవ్ర సమస్య ఏర్పడుతుందని డీన్‌రస్క్

వాషింగ్టన్, మార్చి 10

వచ్చే సెప్టెంబరు నెలలో ఐక్యరాజ్య సమితిలో కమ్యూనిస్టు చైనాకు స్థానం కల్పించి జాతీయ చైనా ప్రతినిధిని తొలగించేట్లయితే చాలా తీవ్ర సమస్య ఏర్పడుతుందని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నిన్న విలేఖరుల గోష్ఠిలో చెప్పాడు.

ఇండియాలో పన్నుల చట్టాలపై కొత్తగ్రంథం

సమితి సహకారంతో అమెరికా భారత దేశాలలో ప్రచురణ

న్యూయార్కు, మార్చి10

"ఇండియాలో పన్నుల స్వరూపం" అనే ఒక కొత్త పుస్తకాన్ని ఇండియా-అమెరికాలలో ప్రచురించనున్నట్లు ఇక్కడ వెల్లడించారు. ఒక భారతీయుడు, ఇద్దరు అమెరికన్లు ఈ పుస్తకం వ్రాశారు.

ఐక్యరాజ్య సమితి కార్యాలయం సహకారంతో హార్వర్డు లా స్కూల్ శాఖలూకు పన్నుల పరిశీలన అంతర్జాతీయ కార్యక్రమం పరంగా ఈ సంపుటాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం క్రింద తయారైన సంపుటాలలో ఇది ఆరవది ఇంతకు ముందు ఆస్ట్రేలియా, బ్రెజిల్, మెక్సికో, స్వీడన్, బ్రిటన్‌లలో పన్నుల విధానాలను గురించి ప్రచురించారు. ఈ కార్యక్రమం క్రింద 80 దేశాలపన్నుల విధానాలను గురించి సంపుటాలు ప్రచురించవలసి ఉన్నది.

హార్వర్డు లాస్కూలులో మాజీ రీసెర్చి అసోసియేట్ వాల్టర్ డబ్ల్యు. బ్రండ్నో, (ప్రస్తుతం ఈయనడిలాస్‌లో లా ప్రాక్టీసు చేస్తున్నారు) హార్వర్డు లాస్కూలులో రీసెర్చి అసోసియేట్ చార్లెస్ సి. కాల్; జూనియర్ ఇండియా సుప్రీమ్ కోర్టు న్యాయవాది నానిపి. పల్కివాలా ఈ పుస్తకం వ్రాశారు.

ఈ సంపుటాన్ని బ్రౌన్ అండ్ కంపెనీ (బాస్టన్) నుంచి కాని, లేక హార్వర్డు యూనివర్సిటీ ప్రెస్ కేంబ్రిడ్జి (మేసచుసెట్స్) నుంచి గాని 15 డాలర్లకు తెప్పించుకోవచ్చును ఇండియాలో ఈ పుస్తకాన్ని బొంబాయిలో ఎన్. ఎం. త్రిపాఠి ప్రచురిస్తున్నారు.

555 పుటలు గల ఈ సంపుటిలో ఇండియా స్వాతంత్ర్య సిద్ధికి ముందు పన్నుల విధానం మొదలు 1960 భారత రాజ్యాంగంలో పొందుపరచిన పన్నుల విధానం దాకా సమస్త విషయాలను విశదీకరించారు ఇంకా ఈ పుస్తకంలో క్లుప్తంగా భారత దేశ చరిత్ర, ఇండియా పూర్వ ఆర్థిక వ్యవస్థ, కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వ వ్యవస్థల స్వరూపం గురించి వివరించారు. ఆదాయపు పన్ను చట్టం, గురించి, ఈ పుస్తకంలో వివరంగా చర్చించారు. ఆదాయపు పన్ను అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించి ఒక ప్రత్యేక అధ్యాయం, వ్యాపార రాబడులమీద మరొక అధ్యాయం, ఈ పుస్తకంలో ఉన్నవి. కొత్త నికర ఆస్తులు, వ్యయ సుంకాలను గురించి కూడా ఇందులో చర్చించారు.

"ఇండియా పన్నుల స్వరూపాన్ని గురించిన ప్రామాణికమైన మంచి గ్రంథం ఇది" అని సమితిలో భారత రాయబారి శ్రీ సి. ఎస్. ఝా దీన్ని వర్ణించారు.

శ్రీ ఝా ఇంకా ఇట్లా అన్నారు: "ఇండియా పన్నుల విధానాన్ని గురించి అవగాహన చేసుకోటానికి ఇండియాలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలనీ, ఇండియాలో లాభదాయకమైన వ్యాపారం చేయాలనీ ఉత్సహిస్తున్న వారికి ఈసంపుటితోడ్పడగలదని విశ్వసిస్తున్నాను."

యూనివర్సిటీల్లో ప్రవేశం

వయఃపరిమితి వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 10

నిన్న రాజ్యసభలో కేంద్రవిద్యామంత్రి డా॥ కె.ఎల్. శ్రీమాలి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి అభ్యర్థులకు కనీసం 16 సంవత్సరాలు వయసు వుండాలని నిర్ణయించిన 17విశ్వవిద్యాలయాల పేర్లు వెల్లడించారు వాటి పేర్లు క్రింద ఇవ్వబడినాయి:

అలహాబాదు, అలిఘర్, ఆంధ్ర, అణ్ణామలై, బొంబాయి, బెనారసు, కలకత్తా, జాదవపూర్, మరట్వాడా రూర్కీ, సాగర్, శ్రీ వెంకటేశ్వర, సర్దార్ వల్లభాయవటేలు విశ్వవిద్యాపీఠ్, విశ్వభారతి, భారతీయ వ్యవసాయ పరిశోధనసంస్థ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు విశ్వవిద్యాలయాలు.

ఈవయఃపరిమితిని నిర్ణయించే విషయంలో ఏదైనా విశ్వవిద్యాలయం ఆభ్యంతరం చెప్పిందా? అని అడుగగా విద్యామంత్రి అవునని సమాధానం చెప్పారు.

శ్రీ దేవకీనందన్ నారాయణ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర విద్యామంత్రి పైసమాచారం తెలియజేశారు.

జెట్టిమంత్రివర్గంపై విశ్వాసప్రకటన

బెంగ్లూర్, మార్చి 10

జెట్టి మంత్రివర్గంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానం నాల్గురోజుల చర్చతదనంతరం నిన్న మైసూర్ శాసనసభచే త్రోసివేయబడినది.

ఇండియాకు పశ్చిమ జర్మనీ ఋణ సహాయం

జర్మన్ మంత్రి వివరణ

బొంబాయి, మార్చి10

పశ్చిమ జర్మనీ మంత్రి డా. హాన్స్ విల్ హెల్మ్, భారతదేశం తన తృతీయ ప్రణాళికా కాలంలో ప్రపంచంలో మొక్కజొన్న వస్తుసామగ్రిని ఖరీదు చేసుకొనుటకు వీలుగా పశ్చిమ జర్మనీ యీ దేశానికి ఇవ్వదలచిన 400 మిలియన్ల జర్మన్ నాణాల ఋణంలో 170 మిలియన్లు వాడుకోవచ్చునని తెలియజేశాడు. ఈ 400 మిలియన్ నాణాలు మొదటి సంవత్సరానికి సహాయింగా యివ్వబడుతాయి. డా. విల్ హెల్మ్ రెండు వారాల భారతదేశ పర్యటన శుక్రవారంతో ముగుస్తుందని, దీని దృష్ట్యా భారతదేశానికి భవిష్యత్తులో కొత్త ఋణాలు పశ్చిమ జర్మనీ నుంచి లభించే అవకాశాలు గోచరిస్తున్నాయని తెలుస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకాలంలోయీదేశానికి తన దేశం 420 మిలియన్ జర్మన్ నాణాలను సహాయం చేసిందని, తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలో 400 మిలియన్ ఋణ సహాయ మందచేయ నిశ్చయించిందని వచ్చే ఏప్రిల్ మాసంలో 170 మిలియన్లు భారతదేశం జర్మనీ నుంచి పొందేందుకు వీలు కల్పించబడుతుందని పశ్చిమ జర్మనీ మంత్రి డా. విల్ హెల్మ్ నిన్న విలేఖరులకు తెలియజేశారు.

శ్రీకె. రామారావు మృతికి రాజ్యసభ సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 10

రాజ్యసభ మాజీసభ్యుడు శ్రీకోటంరాజు రామారావు అస్తమయంపట్ల యీవేళ రాజ్యసభలో సంతాపం వెల్లడించబడింది సభ్యులు నిమిషంసేపు నిలువబడి మౌనం పాటించారు.

శ్రీ రామారావు 1952-54 లో రాజ్యసభా సభ్యుడుగా ఉన్నారు.

రాజ్యసభ అధ్యక్షుడు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ సంతాపం వెల్లడిస్తూ ప్రకటన చేశారు.

సారంలేని భూములలో గిట్టుబాటుగా వ్యవసాయం

లండన్ ఇంజనీరు రూపొందించిన కొత్త పద్ధతి

న్యూఢిల్లీ మార్చి 10

సారం లేని భూములలో వ్యవసాయం గిట్టుబాటుగా ఉండేట్టుచేసేకొత్త పద్ధతిని కనిపెట్టానని లండన్‌లోని ఒక ఇంజనీరు శ్రీ ఎ.సి.సిప్ చెబుతున్నారు. ఇటువంటి ప్రయోగాలు ఇదివరకు చాలా జరిగినవి. కాని అవన్నీ చాలా ఖర్చులతో కూడిన పద్ధతులు కనుక వాటిని ఏదేశమూ అమలుజరిపే అవకాశాలు లేవని న్యూసైంటిస్టు పత్రికలోని ఒక వ్యాసం వివరించుతోంది.

తక్కువ ఖర్చుతో సారంలేని భూములలో గిట్టుబాటు వ్యవసాయము చేయడానికి ఉపయోగపడే పరికరాలను కనిపెట్టానంటున్నారు శ్రీసిప్. ఒక ఇసుక చెరువులో మొక్కలను పెంచుతారు నత్రికామ్ల-నత్రితము సప్లయ్ చేసే ద్రావకాలతోనింపుతారు. చెరువులో మొక్కలు పెరగడానికి ఆ ద్రావకం అవసరం. సమంగా అన్నిమొక్కలకూ ద్రావకం సప్లయ్ చేసే విధుత్ పరికరం చెరువుఅడుగు భాగంలో ఉంటుంది.

ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభ

కర్నూలు, మార్చి 10

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభ మే నెలలో కర్నూలులో జరుపబడునని తెలుస్తున్నది.

ఈమహాసభ విషయమై జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈనెలాఖరులో జరుపబడును. మహాసభ కర్నూలు పట్టణంలోనే జరుగును. మహాసభ స్థల నిర్ణయము, రాష్ట్రం నుండి వచ్చే ప్రతినిధులకు ప్రత్యేక బసలు ఏర్పాటుచేయుటకు జిల్లా కాంగ్రెసు తగు శ్రద్ధతీసుకొంటున్నది. (మా.వి)

అస్సాంలో నూనెశుద్ధి కర్మాగారం

న్యూఢిల్లీ, మార్చి 10

1961 అంతంవరకు నున్మాటి (గౌహతి) వద్ద ఏర్పరచబడే ప్రభుత్వ నూనెశుద్ధి కర్మాగారము ఉత్పత్తిని ప్రారంభించగలదు. దీని ఉత్పాదక శక్తి 750 వేల టన్నులు.

ప్రేలుడు ప్రమాదంలో నల్గురి మృతి

కాలంగిర్, మార్చి 10

ఇక్కడికి 48 మైళ్ల దూరంలోగల సోనేపుర్‌రోడ్‌లో బాణపంచాలు తయారుచేసే పావులో ప్రేలుడు సంభవించి నలుగురు చనిపోయారు.

నదీజలాల వివాదం: కేంద్రం ప్రతిపాదనలు?

న్యూఢిల్లీ, మార్చి 10

నదీ జలాల వివాదం విషయమై కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని ప్రతిపాదనలు పంపిందని మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ శంకరరావు చ్యవన్ అన్నారు.

మహారాష్ట్రకు చెందిన ఎం. పి. ల సమావేశములో శ్రీ శంకరరావు చ్యవన్ పై విషయము తెలియజేశారు. కేంద్ర ప్రతిపాదనలపై మహారాష్ట్ర ప్రభుత్వము ఇంకా అభిప్రాయము తెలుపలేదు. తెలిపిన పిమ్మట కేంద్ర ఇరిగేషన్ మంత్రి రాష్ట్రప్రభుత్వముతో చర్చలు జరుపుతారు. పిమ్మట యీసమస్య పరిష్కారానికి గాను ఢిల్లీలో ఆయారాష్ట్రాల ప్రతినిధుల సమావేశం జరుగగలదట.

—...

విజయవాడ మునిసిపల్ స్పెషలాఫీసర్ కృషి

శ్రీ మరుపిళ్ళచిట్టి అభినందనలు

హైదరాబాదు, మార్చి 10

విజయవాడ శాసనసభ్యులు, పట్టణ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ మరుపిళ్ళచిట్టి ఇలా ప్రకటించుచున్నారు:

కొంపగోడు లేక విజయవాడ శాల్వగట్లపై నివాసమేర్పరచుకొన్న బీదప్రజానీకానికి మునిసిపాలిటీ ఆధ్వర్యాన ఆరోగ్యకరమైన వాతావరణములో నవీన సౌకర్యములతో కాలనీ నిర్మింపజేసి యీనెల 3 న ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యచే ప్రజాభిప్రాయానుసారం "అజిత్ నగర్"అని పేరుతో కాలనీ ప్రారంభోత్సవము జరుగుటకు దోహదము చేసిన విజయవాడ మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ అజిత్‌సింగ్ అభినందనీయులు. ఆంధ్రప్రదేశ్‌కే కూడ లభియిన విజయవాడ పట్టణములో స్టేడియము నిర్మాణానికి శ్రీ ముఖ్యమంత్రిచే పునాదిరాయి వేయించుటతో విజయవాడ అభ్యుదయానికే నాంది అయింది. విశాలమైన రోడ్లు, లైట్లు, మంచినీటిపథకాలు, విద్య, వైద్యాలయాలు మొదలగు ఆధునిక సౌకర్యములతో కూడిన పునరావాస కార్యక్రమమును, స్పెషలు ఆఫీసరు పదవి చేపట్టిన అత్యంత స్వల్పకాలములోనే శ్రీ అజిత్‌సింగ్ దీక్షతో అమలు జరుపబూనుట ముదావహము. యింతియేగాక, పట్టణ సర్వతోముఖాభివృద్ధికి సమగ్ర అభ్యుదయానికి శ్రీ అజిత్ సింగ్ నిర్వహింపదలచిన అన్ని అభ్యుదయ కార్యక్రమములకు మా పట్టణ కాంగ్రెసు కమిటి, పది మండల కాంగ్రెసు కమిటీలు సంపూర్ణ సహకార సానుభూతులు అందించి కృషి చేయగలవు.

...—

కసావుబూకు తిరిగి హామర్షెల్డ్ లేఖ

న్యూయార్కు, మార్చి 10

కాంగో రిపబ్లిక్‌లో వ్యవహారాల నిర్వహణకై సమితికి కాంగో ప్రభుత్వానికి మధ్యగల గత సంవత్సరపు ఒప్పందపు అంశాలను గురించి సమితి ఉన్నత కార్యదర్శి డాగ్ హామర్షెల్డు కాంగో అధ్యక్షుడు కసావుబూకు తిరిగి ఒక లేఖ వ్రాశాడు. ఆఒప్పందపు అంశాల నాతడు జ్ఞాపకము చేశాడు.

ప్రస్తుతము కసావుబూ కాంగో నాయకుల ఉన్నతస్థాయి చర్చల్లో పాల్గొంటూ మడగాస్కేలోని టనానారివ్‌లో ఉంటున్నాడు.

డాగ్ లేఖ అక్కడికి పంపబడింది.

— —

మటాడి, బనానాల పునరాక్రమణ

సమితికి అవసరమని

కసావుబూకు శ్రీ దయాళ్ లేఖ

న్యూయార్కు, మార్చి10

గత వారాంతంలో ఐక్యరాజ్య సమితి సేనల నుండి కాంగో సేనలు స్వాధీన పరుచుకున్న మటాడి, బనానా కేంద్రాలకు తిరిగి సమితి సేనలు వచ్చి వాటిని స్వాధీన పరుచుకోడం అవసరమేనని కాంగో అధ్యక్షుడు కసావుబూకు ఒక లేఖలో సమితి ప్రత్యేక

ఉషా



మిషనుపై ఉల్లాసంగా కుట్టవచ్చును!
ఇండియాలో ఉత్తమమైన కుట్టు మిషను

నగదు లేక వాయిదాల పద్ధతిపై పొందగలరు.

తయారుచేయువారు:-

ది సై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్., కలకత్తా.

ఇండియాకు సోల్ అమ్మకపు ఏజంట్లు:-

మెసర్స్: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్

-: డిస్ట్రిబ్యూటర్లు :-

—నథూలాల్ జి—

గన్ ఫౌండ్రి, హైదరాబాద్ ఫోన్: 5118	రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 6415.	మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.	నిజాంషాహి రోడ్, హైదరాబాద్.

(A. A)

ముషీరాబాద్ లోని స్టోర్ నందు ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వస్తువులు
12-3-1961 ఆదివారం ఉ॥ 9-0 గం॥
వేలములో అమ్మబడును

900×20, 825×20, సైజుల వేలాది టైర్లు, ఇతర సైజులవి, ప్లాడ్స్, ట్యూబులు, వందలాది, ఖాళీ పీపాలు, ఉపయోగించబడిన ఇంజన్ ఆయిల్ క్యాటరి స్క్రాప్ 6 మరియు 12 వోల్ట్స్ పెద్ద మొత్తములో గలది, టన్నులలోగల అల్యూమినమ్ స్క్రాప్ బ్రాస్ మరియు అల్యూమినం బోరింగ్ బ్లాక్, డ్రమ్ములు, బిల్స్, పాత్రలు వాటితోనవో పాత మోటారుభాగములు, జాజిలెక్కు స్క్రాప్ పెద్ద మొత్తములో వున్నది. రద్దిభాగితము, గోనె సంచులు, ఇతర ఉపయోగకరమైన వస్తువులు.

1961 మార్చి 8 నుండి తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్- (ఆం. ప్ర.)
ఫోన్ నెం: 5111.

సులభ మార్గమున

భద్రపర్చుకోండి!

మా అభివృద్ధికరమైన రిపాసిట్ పద్ధతి కొద్దిపైకము (కొద్ది మొత్తముల) తో మీ ఆదాయములను వృద్ధి కొంటిరు కొనుటకు మీకు సహకరించును.

మాయొక్క ఏ బ్రాంచీనుండియైనా ఈ సర్వసాధారణమైన పద్ధతియొక్క వివరములను అడగండి.

SBH

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హెడ్ ఆఫీసు: హైదరాబాద్, దక్కన్ (ఆంధ్రప్రదేశ్)

ఆంధ్రప్రదేశ్, బొంబాయి రాష్ట్రము మరియు ఢిల్లీ రాష్ట్రమందు, సైదాబాద్ రాష్ట్రము మరియు మద్రాసు పట్టణమందును, 50 కంటె ఎక్కువగా నున్న బ్రాంచీలద్వారా మీకు సేవ చేయుచున్నది.

SISTA'S-SBH-3-TEL

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం, మార్చి 12

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని, 7-00 తె-వా. 7-15 "అమర వాణి" (విజయవాడ నుండి రిలే), 7-30 అంబాదాస్ ఆప్టే: ఖయాల్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్స్ ట్యూన్స్, 8-35 బదేగులామ్ అలీఖాన్: ఖయాల్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్చోంకేలియే", 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్‌సుగమ్ సంగీత్, 2 10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 తరుణభారతి, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 ఉత్తమ ఇల్లాలు వాటిక రచన: బుచ్చిబాబు, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లంలో, 9-45 అంధోనిమాట్యూస్: వయొలిన్, 10-0 ఆర్. కె. పాత్రో: ఖయాల్ పూరియా, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 నేదునూరి కృష్ణమూర్తి, వి. కుప్పుస్వామి: వయొలిన్ వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైదరాబాదు ఎ వలె, 4-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైద్రాబాదు ఎ వలె, 9-15 ప్రొ॥ వి. కె. ఆర్. వి. రావు ప్రసంగమునకు తెలుగు అనువాదము, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 భక్తి రంజని, 7-00 తె.వా, 7-15 అమరవాణి, 7-30 త్యాగరాజ కృతిసమామ్నాయం ఎస్. పినాకపాణి, 7-45 సంగీతశిక్షణ 8-00అం.వా, 8-15 హిం.వా, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమము, 9-00 వార్తాసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్. సుబ్బలక్ష్మి, 1-00 లలిత సంగీతం: మాధవపెద్ది రామస్వామి, బూర్గుల రామమూర్తి, 1-30 "ఆదర్శ శిఖరారోహణం" ధ్వని చిత్రం సమర్పణ: ఈమనిశంకరశాస్త్రి, 1.50 తె-వా, 2-00 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

3-00 తరుణభారతి (హైద్రాబాదు నుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ వలె, 9-00 అం.వా, 9-15 అన్నమాచార్య సంకీర్తనలు, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 అన్నమాచార్య సంకీర్తనలు 10-00 ఎస్. సుబ్బలక్ష్మి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఢిల్లీ బహిరంగసభలో పంత్‌జీకి శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మార్చి 10

పండిత పంత్ అస్తమయంద్వారా దేశానికి గొప్ప చతుర రాజనీతివేత్త, దేశ భక్తుడు లోపించాడంటూ భారత ప్రభుత్వము కావించిన ఒక తీర్మానం నిన్న భారత ప్రభుత్వ అసాధారణ గెజెటులో ప్రచురించబడింది. పండిత పంత్ అనారోగ్యముతో ఉన్నప్పటికీ అవిశ్రాంతముగా దేశముకోసము సేవ చేసి ఎంతో పనిచేసేవారని ఆ తీర్మానములోఉంది. పంత్‌జీ అకుంఠితస్ఫూర్తి దేశభక్తి, నిశిత ఏకాగ్రత ప్రజల నెల్లప్పుడూ ఉద్బోధ పరచగలవని తీర్మానములో పేర్కొన్నారు.

బహిరంగ సంతాపసభ

నిన్న రామలీలామైదానములో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సంతాప సభలో పండితపంత్‌కు జోహార్లర్పించబడ్డాయి. ఢిల్లీ పౌరులు లక్షమందికి పైగా యీసభలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు భారత స్వాతంత్ర్యోద్యమ వీరులు అగ్రగామి నాయకుల్లో ఒకరైన పండితపంత్ అస్తమయము ఆశనిపాతమువలె వచ్చి తీవ్రసంతాప కారణమైందని ఆయన జాతీయ సమైక్యతా భవన మూలస్తంభమనీ ఈ బహిరంగసభలో తీర్మానించబడింది.

హిందీలో తీర్మానాన్ని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ చదివారు. ప్రజలంతా నిలువబడి అంజలి ఘటించి మౌనము పాటించి ఆమోదించారు.

అంతకుమునుపు వివిధ పక్షాల నాయకులు పంత్‌జీని స్మరిస్తూ ప్రసంగాలు చేశారు.

బ్రిటిష్‌రాణి సంతాపం

బ్రిటిష్ రాణి ఎలిజబెత్ పంత్‌జీ మృతివల్ల తన తీవ్ర సంతాపాన్ని వెల్లడిస్తూ రాష్ట్రపతి డా॥ ప్రసాద్‌కు ఒక సందేశము పంపింది. ఇటీవల ఆమె తన భారత పర్యటన సందర్భముగా పంత్‌జీని కలుసుకొని ఉంది కూడా.

కుక్కతో రోదసీనౌక ప్రయోగం

మాస్కో, మార్చి 9

రష్యా నేడు ఒక రోదసీ నౌకను కుక్కనుఉంచి వదలినది నిర్ణీతపరిధికి ఈరోదసీ నౌక వెళ్లి క్రిందనుండి ఇచ్చిన ఆదేశంప్రకారం నిర్ణీత భూభాగంలో దిగినదని టాస్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

రష్యా ప్రయోగించిన ఈరోదసీ నౌక నాల్గవది. దీనిబరువు నాల్గున్నర టన్నులు. ఈనౌకలో ఉంచబడిన కుక్క ఇతరజీవజాలం సురక్షితంగానే భూమికి చేరినవి.

బ్రిటన్‌లో గాంధీ స్మారకనిధి

ధర్మకర్తల ఏర్పాటుకు 22న సమావేశం

లండన్, మార్చి 10

మహాత్మాగాంధీ స్మారకనిధి నిమిత్తం ఒక కార్యవర్గాన్ని, ధర్మకర్తలను నియమించేందుకుగాను మార్చి 22న బ్రిటన్ కామన్స్ సభా భవనంలో సమావేశం ఏర్పాటు చేయబడింది. సర్ ఫ్రెడరిక్ జేమ్స్ అధ్యక్షత వహిస్తారు. బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ కూడ హాజరౌతుంది.

శాసనమండలి ప్రశ్నోత్తరాలు: బడ్జెటు చర్చ

హైద్రాబాద్, మార్చి 10

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రాథమిక మాధ్యమిక విద్యా సంస్థలకు సంబంధించిన పాఠ్యక్రమాలు యేకీకరణ మొనర్చుటం పూర్తి అయిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి పి. పట్టాభి రామారావు నిన్న శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానము చెప్పారు.

కోడూరు భారీ సహకార సంస్థలో జరిగిన ధన దుర్వినియోగము విషయములో విచారణ సాగుతున్నదని ఈ వ్యవహారములో రూ. 6912-42న. పైసలు మొత్తము చిక్కుకొని వున్నదని సహకారశాఖ మంత్రి శ్రీ కళ్లూరి చంద్రమౌళి, శ్రీ కొల్లా వెంకయ్యకు జవాబు చెప్పారు.

వేతన నిర్ణయ సంఘ నివేదికలోని రెండవ భాగములో ఉపకార వేతనాలు, ఉద్యోగుల పదవీ విరమణ మొదలైనవి పేర్కొన బడ్డాయని వాటిని సవరించబడ్డ జీతాల స్కేళ్ళను ప్రభుత్వ ఉద్యోగులకు స్థానిక సంస్థలలో పనిచేయువారికి వర్తింప చేసిన తర్వాత పరిశీలనలోకి తీసుకోవటము జరుగుతుందని ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి శ్రీ ఈశ్వర రెడ్డి ప్రశ్నకు బదులు చెప్పారు.

ఉపాధ్యాయులకు చెందిన కరువు భత్యములను వారి జీతాలలో కలపాలనే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో లేదని ఆయన అన్నారు.

కడెం ప్రాజెక్టు

కడెం ప్రాజెక్టు నమూనా మార్పుటము జరిగిందని, దాని శక్తి పెరిగిందని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ వి. గంగారాంకు చెప్పిన జవాబులో వెల్లడించారు. ప్రాజెక్టు నిర్మాణము 1961 జూన్ నాటికి పూర్తి కాగలదని, దీనిని కట్టేందుకు యిప్పటివరకు 5 కోట్ల 20 లక్షల 78 వేలు రూపాయలు వ్యయము చేయటము జరిగిందని దీనిని పూర్తిచేయటానికి అదనముగా మరొక కోటి 91 లక్షలు కావాలని ఆయన వివరించారు. పబ్లిక్ వర్క్సు మంత్రి మరొక ప్రశ్నకు చెప్పిన సమాధానములో శ్రీశైలజల విద్యుత్ ప్రాజెక్టునకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమాలు ప్రారంభించే నిమిత్తం 1[illegible]లక్షల రూపాయలు కేటాయించటము జరిగిందని, ప్రాజెక్టు ప్రాంతానికి రోడ్లు వేయటానికిగాను వెచ్చించిన మొత్తము 17 లక్షలు దాటిందని, కేంద్ర ప్రభుత్వమునుంచి ఈ ప్రాజెక్టు సందర్భములో రాష్ట్రమునకు అనుమతి లభించిన తర్వాత ప్రాజెక్టు పని ప్రారంభించటము జరుగగలదన్నారు.

ఎన్.జి.ఓ.ల సంఘ కార్యకర్తలపై రహస్యంగా దర్యాప్తులు సాగించవలసిందని ప్రభుత్వం ఉత్తర్వు లివ్వలేదని శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

బడ్జెటుపై చర్చ వివరాలు

శాసన మండలిలో ప్రభుత్వ 1961-62 సంవత్సరపు బడ్జెట్‌పై సాధారణచర్చలో విద్యా స్థాయి పడిపోకుండా ఉపాధ్యాయులకు సహాయపడాలని సభ్యులు సూచించారు. శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. సుబ్బరాజు నిన్నటి సమావేశానికి అధ్యక్షత వహించారు. విద్యా స్థాయిని పరిరక్షిస్తూ కాపాడాలంటే ఉపాధ్యాయ వృత్తిలో చాల అభివృద్ధి జరగాలని విద్యా స్థాయి దిగజారిపోకుండా చూడవలసిన అవసరమేర్పడిందని శ్రీ కె. వి. నారాయణ రెడ్డి (స్వ. ఉపాధ్యాయ) వివరించారు.

బడ్జెట్ ప్రతిపాదనలను అందచేసిన ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డికి శ్రీ రామలింగరాజు (కాం) అభినందనలు తెలిపారు మైనర్ యిరిగేషన్ వర్క్సుకు సంబంధించిన మరమ్మత్తులకు ముందు ప్రాముఖ్యమివ్వవలసిందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయ వృత్తిలో వున్నవారి విషయంలో అశ్రద్ధ చూపుతున్నదని శ్రీ ఎ. గురువారెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల విషయంలో వేతనాల సంఘం అనుసరించిన విధానాన్ని చేసిన పొరపాట్లను ఆర్థిక మంత్రి దృష్టిలో పెట్టి బడిపంతుళ్ళ తీసుకొన్న యెక్కువ మొత్తాలను వారినుంచి తిరిగి తీసుకొనే కార్యక్రమానికి ప్రభుత్వం స్వస్తిచెప్పాలని శ్రీ గురువారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల బ్లాక్ గ్రాంట్లను పెంచినందుకు డా॥ ఎల్. నారాయణ (స్వ) ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ ఉస్మానియాకు 20లక్షలు, శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర విశ్వవిద్యాలయాలకు చెరి పదిలక్షలు కేటాయించబడ్డాయని పేర్కొన్నారు. వ్యవసాయ కార్లకు అమ్మోనియం సల్ఫేట్ చాలినంత సరఫరా చేయనందుకు ప్రభుత్వాన్ని శ్రీ బి పాపిరెడ్డి విమర్శించారు.

సిర్మల్ వద్ద స్వర్ణ ప్రాజెక్టు ఆదిలాబాదు వద్ద పోచంపాడు ప్రాజెక్టు గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ వలె, 9-00 అం.వా, 9-15 అన్నమాచార్య సంకీర్తనలు, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 అన్నమాచార్య సంకీర్తనలు 10-00 ఎస్. సుబ్బలక్ష్మి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

లేఖనాలు

బాలికలకు పాలిటెక్నిక్‌లకన్న బి. టి. కాలేజీలు అత్యావశ్యకము

ఆర్యా!

హైదరాబాద్‌లోను, కాకినాడ శ్రీకాకుళములలోను బాలికలకై పాలిటెక్నికల్ పాఠశాలలు ఏర్పాటు చేయుటకు అఖిలభారత సాంకేతిక విద్యా దక్షిణ ప్రాంతీయ కమిటీవారు సిఫారసు చేసినట్లు పత్రికలలో పడినది. ఈ వార్త హర్ష దాయకమేకాని, 20. జిల్లాలతోను భారత దేశమున ప్రధాన రాష్ట్రాల్లో ఒకటగు ఆంధ్రప్రదేశమున స్త్రీలకై ట్రయినింగ్ కాలేజి ఒకటి గూడా లేకపోవడము విచారకరము ఇతర రాష్ట్రాలలోను, చిన్న చిన్న పట్టణములలోను ఉదాహరణార్థము దయాల్‌బాగ్ లాంటి 9-10 వేల జనాభాగల కాలనీలో గూడ స్త్రీలకు ప్రత్యేకముగా బి. టి. మరియు ఎం. ఏ. కాలేజీలు కలవు. ప్రజా ప్రతినిధులు కూడ, ప్రభుత్వ దృష్టిని ఇటువైపు మరల్చినట్లు పత్రికల వల్ల తెలియుటలేదు.

హైదరాబాద్ నగరమున స్త్రీ విద్య, అభ్యుదయమును గురించి కృషి చేసిన రాజాబహద్దర్ కాలేజి వ్యవస్థాపకులు, సైన్సు, ఆర్టు సబ్జెక్టు పెట్టి మరొక నకలు కళాశాలను పెట్టి నారేశాని "స్త్రీ"లకు గౌరవ ప్రదమైన వృత్తికి సంబంధించిన, ట్రయినింగు కాలేజిని స్థాపించుటకు ఆలోచించనులేదు. ఇప్పటికి మించనిదిలేదు. పై కళాశాల నిర్వాహకులు, వచ్చే అకడమిక్ వత్సరమున సైనా ట్రయినింగు కాలేజిని పెట్టుటకు పూనుకోగలరని విశ్వసించుచున్నాను.

ప్రభుత్వమువారు సిటిలో నున్న, వుమన్స్ కాలేజి ఆవరణమున లేక నగర మధ్యనున్న ఏదైనా స్థలమున స్త్రీలకు బి. టి. కళాశాలను వచ్చే సంవత్సరముననే ఏర్పాటు చేయుటకు పూనుకోవలయునని కోరుచున్నాను.

ఇట్లు
"రిపుహర"

మెసర్స్ కల్వసూర్యనారాయణ
కర్సంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4413
హైద్రాబాద్, మార్చి 10
(క్వింటల్ ధరలు)

వానకరాంబు	54-00	56-00
గర్కలు	50-00	52-50
పాలకుర్కులు	55-00	56-50
24 నంబర్లు	64-00	66-50
బంగారుతీగెలు	66-00	69-00
గుజ్జలు	56-00	58-00
గొట్టెకియ్యం	48-00	51-50
కుసుమకియ్యం	58-00	59-50
దొడ్డకియ్యం	52-00	54-05
వెంర్లు [illegible]	55-0	58-00
సాంబర్లు	66-00	69-50
కొత్తసాంబర్లు	60-00	64-00
నూకలు	80-00	48-00
వరంగల్ సాం. పా॥	74-50	75-00
బన్సి గోధుమలు	57-00	60-00
కుసుమలు	53-00	54-00
కందులు పెద్దవి	39-00	40-00
కందులు చిన్నవి	36 00	37-00
మినుములు	50-00	54-00
సెనగలు	49-00	50-00
తెల్లం కొ॥	35-00	40-00
పెసళ్ళు కొ॥	52-00	54-50
జ జొన్నలు	39-00	41-00
స జొన్నలు	32-50	33-50
మిరపకాయలు	80-00	140-00
పసుపు	88-00	91-00
ఉల్లిగడ్డ కొ॥	14-00	17-00
చింతపండు కొ॥	55-00	60-00
నల్ల పులునలు	30-00	31-50
తెల్లనువ్వులు	130-00	142-00
పద్దలు	41-00	42-00
పెద్ద కందిపప్పు	55-00	56-00
చిన్న కందిపప్పు	50-00	51-00
పెసరపప్పు	61-00	62-00
పెసరపప్పు	73-00	75-00
మినుపపప్పు	70-00	71-00
ఆముదాలు	62-00	63-10
లంకపిండి	46-00	47-00
ఇలాతిదాన చి॥ 18	83-00	85-50
యెర్రనువ్వులు	115-00	124-00
యెర్ర కొబ్బర్లు	51-00	52-50
ఆల్లం	50-00	55-00
యెల్లిగడ్డ	30-00	50-00
పల్కునూనె	213-70	
ధనియాలు	85 00	96-00

పనులు ఆలస్యమునకు తావివ్వకుండా ప్రారంభించాలని శ్రీ ఆరిఫ్ ఖాన్ (కాం) అన్నారు. శ్రీ జి. వి. శేషశాస్త్రి (నియమిత సభ్యుడు) శ్రీ సి. హెచ్. సుబ్బారావు, (స్వ) యింకా తదితర సభ్యులు చర్చలో పాల్గొన్నారు.

ప్రకటన

తేది. 1-4-61 మొదలు 31-3-62 కాలము వరకు స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, హైద్రాబాద్ తాలూకు "సైకిల్ స్టాండ్" గుత్తక్రయమును గురించి తేది. 2-3-61 మధ్యాహ్నము 3 గంటలకు లైబ్రరి ఆఫీసులో వేరే జారీచేసిన నోటీసులో కనపరచిన పద్ధతుల ననుసరించి వేలం వేయబడును. నోటీసులోని 3వ షరతు ప్రకారము డిపాజిటు పైకము 18-3-61 తారీఖున 3-30 గంటల లోపున చెల్లించిన వారినే వేలంలో పాల్గొన నిచ్చెదరు. వేలం షరతుల తాలూకు నోటీసు లైబ్రరి ఆఫీసులో 10-30 గం॥ నుండి 5-30 గం॥ల కాలములో పొందవచ్చును.

లైబ్రేరియన్

12-3-61 ఆదివారం రాత్రి 9-30 గం. లకు

ఆంధ్ర యువతీ మండలి హాలులో బర్కత్‌పురా కళాకేంద్రం సహాయార్థం.

శ్రీ నవ్యకళా నాట్యమండలి (హైద్రాబాద్) వారు సమర్పించు

అహల్య (పౌరాణిక నాటకం)

రచన:- శ్రీ కందికొండ సత్యనారాయణ.

నటీనటులు:- శ్రీమతి రాజ్యశ్రీ, శ్రీమతి విజయ, శ్రీ వి. హరి ఎం. ఏ; ఎన్. రామచంద్రరావు బి. ఎ. ఎల్. ఎల్ బి. ఎల్. సుబ్బారావు, బి. ఎ. ఎల్. ఎల్. బి; సత్యనారాయణ. ఎ. పురుషోత్తమరావు, ఆచార్య కొమాండూరి, కె. బ్రహ్మాణ్యం.

రేట్లు:- రూ. 10, 5, 2, 1.

4వ సంయుక్త వారము!

"THE SWORD & THE DRAGON"

అపూర్వ కలియుగ భీముడు

(సోవో స్కోప్- సోవో కలర్)

ప్రత్యేక ఆకర్షణ:

"A MILLION IN A BAG" (కార్టూన్)

అజంతా & దీపక్ మహల్
సికింద్రాబాద్ హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.

(Nima) —అన్నపూర్ణా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతివారు పొగడుచున్న ఉత్తమ చిత్రం

శ్రీ రామ మోహన్ ప్రొడక్షన్స్:

పచ్చని సంసారం

(నృత్యములు రంగులలో కలవు) (తెలుగు)

తారలు: అంజలీదేవి, తెనిసిగణేశన్, కమలాలక్ష్మణ్, బి. సరోజాదేవి, నాగయ్య.

ప్రభాత్ హైద్రాబాద్ & ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-0, 9-30.

—డిస్ట్రిబ్యూటర్స్: అన్నపూర్ణా పిక్చర్స్, సికింద్రాబాద్.

(Trupix)

6వ సంయుక్త వారము

రాజ్‌కపూర్స్:

జిస్‌దేశ్ మెగంగాబహతిహై

దిల్‌షాద్-హైద్రాబాదు. & మిసర్వా-సికింద్రాబాదు.
3 ఆటలు: 2-00, 5-45, 9-30 3 ఆటలు: 2-30, 6-15, 9-45

మరియు

ప్రకాష్-గుల్బర్గా. దీపక్ లాతూర్. లిబర్టీ-బాంబేడ్.

డిస్ట్రిబ్యూటర్స్:- దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్

4వ సంయుక్త వారం

ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించు హాస్యరస చిత్రము.

క్రిష్ణ చిత్రా వారి:

బావ మరదళ్లు

తా: కృష్ణకుమారి, సి.ఎస్. ఆర్, సూర్యకాంతం, నాగభూషణం, మాలిని.

రాహత్ మహీరాబాద్ చిత్రా సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

నేడు, రేపు 3 ఆటలు: 2-00, 6-00, మరియు 9-30.

(Trupix) సుందర్ పిక్చర్స్ విడుదల.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానము గాగల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించ బడుదురు.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంటు బాండ్ వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	పని పూర్తిచేయవలసిన కాలపరిమితి	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1.	నిజామాబాదుజిల్లా, బాల్‌కొండలో బేసిక్ ట్రెయినింగ్ స్కూల్ మరియు హాస్టల్ నిర్మాణము.	పూర్తి కంట్రాక్టు	రూ. 4335/-	రూ. 4335/-	ఒక సంవత్సరము	రూ. 15-30	25-3-1961	15-3-61 నుండి 23-3-61
2.	మహబూబునగర్ జిల్లాలో మఖ్తల్ నారాయణపేట రోడ్డుపై మైలు 10/1 లో వంతెన (Causeway) నిర్మాణము.	,,	రూ. 2033/-	రూ. 2033/-	,,	రూ. 20-40	,,	,,

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకమవున్నతో సహా రొక్కంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు పరోజైనా ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

సయ్యద్ హసన్ అలీ,
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి., మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్ హైద్రాబాద్.

3 వ వారము

నగరములో ఉత్తమచిత్రము.

The World's Most Honored Show

52 Best Picture Awards and World-Wide Honors

MICHAEL TODD'S

Around the World in 80 days

ప్రతిరోజు ఆటలు: 6-15, 9-30 గం॥ ఆదివారము, సెలవు రోజులలో సా॥ 2-45 గం. మ్యాటినీలు.

ప్లాజా - సికింద్రాబాద్. (Screen)

న్యూయార్కు పత్రి

న్యూయార్కు మార్చి 10

ప్రారంభం 88-25

ముగింపు 88-27

15 వ సంయుక్త వారం

ఎన్. ఎ. టి. వారి

సీతారామ కళ్యాణమ్

(తెలుగు)

కమల్ సెలెక్టు

హైదరాబాద్. బొల్లారం.

ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥

9 వ వారం!

విజయ-హన్మకొండ.

5 వ వారం:

అశోక్ - నిజామాబాద్

—ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

పండిత పంత్‌కు మరికొన్ని చోట్ల శ్రద్ధాంజలి

హైద్రాబాద్, మార్చి 10

కేంద్ర హోం మంత్రి పండిత పంత్ అస్తమయ వార్తవిని పలు సంస్థలవారు తమ తీవ్ర సంతాపాన్ని వెల్లడిస్తూ ప్రకటనలు చేశారు. మరికొన్ని సంతాప సమావేశ వార్తలు దిగువ ఇస్తున్నాం-

కేంద్ర హోంమంత్రి పండిత్ గోవింద వల్లభ పంత్ మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక రఘునాథ్ మల్ బ్యాంక్ సిబ్బంది సంతాప తీర్మానం చేశారు. తీర్మానంలోవారు శ్రీ పంత్ కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశించారు.

ఉస్మానియా వైద్యశాల ప్రాథమిక కార్మిక శిక్షణా కేంద్రపు కార్మికోపాధ్యాయులు శ్రీ శా.కాశీ విశ్వనాథగుప్త సంతాప సందేశం పంపారు.

ఒకదినము విచార సూచకంగా ఉస్మానియా వైద్యశాల ప్రాథమిక కార్మిక శిక్షణా కేంద్రము మూసివేయనైనది.

శ్రీ గోవింద వల్లభపంత్ ఆత్మ శాంతికొరకు ఉప్పుగూడ కార్మికశిక్షణ రాత్రిపాఠశాల విద్యార్థులు రెండు నిమిషములు మౌనంవహించి పాఠశాలను ఆనాటికి మూసివేసినారు.

పండిత గోవిందవల్లభపంత్ నిర్యాణముపట్ల, గాఢసంతాపము వెలిబుచ్చుతూ, భారతమాత ముత్యాల హారమునుండి, ఒక ఆణిముత్యము దిగజారిపోయినదని శ్రీ శేరుపల్లి బ్రహ్మయ్య అధ్యక్షతలో జరిగిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మహాసభవారు సంతాప తీర్మానం చేశారు. రెండు నిమిషములు మౌనముపాటించిరి.

కర్నూలుజిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి శ్రీపంత్ నిర్యాణంపట్ల తమ గాఢసంతాపాన్ని వ్యక్తపరుస్తూ "ఒక గొప్పనాయకుని మనదేశం కోల్పోయింది". ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయాలలో ఆయన సలహాలు అనన్యము, ఇరుప్రాంతాల విషయాలను విపులముగా తెలుసుకొని నిష్పాక్షికంగానిర్మొగమాటంగా, నిర్భయంగా, నీతి, నిజాయితీలతో చెప్పతారు. మనమందరము అదేమార్గంలో దేశసేవచేసి ఆయనకు ఆత్మశాంతిని చేకూర్చడమే మనకర్తవ్యం"అన్నారు.

భారత ప్రభుత్వ హోంశాఖా మాత్యులు భారత రత్న పండిట్ గోవింద వల్లభపంతు మరణ వార్త వినగానే విజయవాడ పట్టణ కాంగ్రెసు కార్యాలయం, వివిధ మండల కాంగ్రెసు కమిటీలు, ప్రముఖ కూడలి ప్రాంతములలోవున్న కాంగ్రెసు పతాకములు విచార సూచకముగా సగము వరకు దించివేయబడినవి. ఈ మరణవార్తవిని పట్టణ మంతయూ విచార సాగరములో మునిగింది. పట్టణ కాంగ్రెసు కమిటి ఆధ్వర్యమున సాయంత్రం సామారంగం చౌకులో ఉపాధ్యక్షులు శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య అధ్యక్షతను సంతాప సభ జరిగింది. 7వమండల కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావుగారు శ్రద్ధాంజలి సమర్పించుచు ఉపన్యసించారు.

అనంతరము డాక్టరు మల్లెల శోభనాచలపతి చక్రవర్తి, శ్రీ రాయని రాములు, శ్రీ దిట్టకవి వీరరాఘవయ్యగార్లు స్వాతంత్ర్య సమర యోధాగ్రేసరునికి శ్రద్ధాంజలి సమర్పించుతూ మాట్లాడినారు.

పట్టణ కాంగ్రెసు కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని సభికులందరు నిలబడి మౌనాన్ని పాటించి యేకగ్రీవముగా ఆమోదించారు.

అనంతరము కాంగ్రెసు కార్యకర్తలందరిచే సామూహికముగా "రాం ధున్" ప్రార్థనచేస్తూ శ్రద్ధాంజలి సమర్పించటముతో సంతాప పౌర మహాసభ ముగిసింది.

కేంద్ర వ్యవహారముల మంత్రి పండిత్ గోవిందవల్లభ పంత్ మృతికి సికింద్రాబాదు బట్టల వర్తకుల సంఘం వారు సంతాపమును వెలిబుచ్చారు. శ్రీ పంత్ అర్ధ శతాబ్దమునకు మించి దేశసేవా పరాయణులై స్వాతంత్ర్య సమరములోను, స్వాతంత్ర్యానంతరము మంత్రి వర్గములో పాల్గొని భారతావనికి గావించిన సేవ ఎప్పటికి మరపురానిదనీ ఆయన ప్రతిభ, ప్రజ్ఞ రాజనీతిజ్ఞత అనుపమానమనీ ఆయన మృతితో యావద్భారత దేశమునకు తీరనిలోటు కలిగినదనీ ఆయన ఆత్మకు శాంతిచేకూర్చుగాకయని భగవంతుని ప్రార్థించుచూ, వారికుటుంబమునకు సానుభూతిని తెలుపుచూ తీర్మానించబడింది.

ఆయుర్వేదాచార్య, పండిత, వి. టి వి. రామానుజస్వామి గారి అధ్యక్షతను ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యాలయంలో సభ్యులు సమావేశమై పండిత గోవింద వల్లభ పంత్ మృతికి సంతాపాన్ని తెలిబుచ్చుతూ తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణమునకై శ్రీ పంత్ చేసిన కృషిని డా॥ శ్రీ ప్రకాశచంద్ర శతపథి వివరించారు. శ్రీ రామనాథశాస్త్రి, పి. సుబ్బన్న పంత్ గుణగణాల్ని ప్రస్తుతించారు.

భారతదేశ హోంశాఖా మాత్యులు, రెండవ ఉక్కు పిండమగు శ్రీ గోవింద వల్లభ పంత్ పరమ పదించిన కారణముగా బాదేపల్లి హైస్కూలు విద్యార్థులు శ్రీ పి వెంకటప్పయ్య అధ్యక్షతన సంతాప సభ గావించి రెండు నిమిషములు మౌన ప్రార్థనలు గావించిరి. తర్వాత శ్రీ పర్వత రాజు శ్రీ టి. కృష్ణమూర్తి, శ్రీ గుర్వా రెడ్డి, శ్రీ రఫియుద్దీన్ మరియు విద్యార్థులు శ్రీ వల్లభాయి పటేల్ తర్వాత ధైర్య సాహసాలతో భారత రాజకీయలను నడిపినది. శ్రీ పంత్ ఆని వక్కాణించిరి శ్రీ పంత్‌మృతికి నిజామాబాద్ గోశాలలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులున శ్రీ కె. వి. గంగాధర్ అధ్యక్షతన సంతాప సభ జరిగింది.

శ్రీయుతులు మన్నరాం గుప్త, గోవర్ధన్‌లాల్, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామేశ్‌చంద్ర పంచాయతిసమితిఅధ్యక్షులు శ్రీనర్సింగ్ రావు, శ్రీ ఆబిద్ అన్సారి (ప్రజాఎడిటర్) పంత్ జీవితచరిత్ర గురించి చెప్పారు.

గోశాల కమిటి, కిరాణమర్చంట్లు మున్సిపాల్టీ వారు సంతాప సభలుచేసి వారి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థించిరి.

గాంధి గంజ్, ముఖ్య వీధులలోని కొట్లు సినిమాలు మూయబడినవి.

జడ్చెర్లలో గోవింద వల్లభపంత్ మరణానికి సంతాప సభ పంచాయత్ కార్యాలయములో జరిగింది. పతాకాన్ని అవనతంగా ఉంచి శ్రీ ఆలూరు వెంకట్రావు ఆయన జీవితచరిత్రను తెలియజేశారు. గ్రామప్రజలెల్లరు 2 నిమిషాలు మౌనం వహించి, పంత్‌కు ఆత్మశాంతి కల్గుటకు భగవంతుని ప్రార్థిస్తూ సంతాపాన్ని వెలిబుచ్చినారు.

బిక్కనూరులో మండల యువజన కాంగ్రెసు కార్యాలయములో ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. నాగభూషణం గుప్త అధ్యక్షతన సంతాప సమావేశం జరిగింది. సభ్యులు పంత్ ఆత్మశాంతికై మౌన ప్రార్థన జరిపారు.

వేములవాడలో దొంగతనం

హైద్రాబాదు, మార్చి 10

కరీంనగర్ జిల్లా వేములవాడలోని పి. మృత్యుంజయం ఇంట దొంగతనం జరిగి రు. 8155 విలువగల ఆస్తి అపహరించబడినది. పోలీసులు కేసు రిజిష్టరు చేసుకున్నారు. ఇంతవరకు ఎట్టి అరెస్టులు జరుగలేదు.

హైదాబాద్-ఆదిలాబాద్ డిలక్స్ సర్వీసు

మార్చి 12 నుండి ప్రారంభం

హైద్రాబాదు, మార్చి 10

హైద్రాబాదు - ఆదిలాబాదుల మధ్య అదనముగా ఒక డిలక్సు బస్సు సర్వీస్ యీ నెల 12 నుండి యేర్పాటు చేయబడుతున్నది. రాణిగంజ్, రామాయంపేట, కామారెడ్డి, ఆర్మూర్ దూద్‌గాం, నిర్మల్, ఇచోడా, గుడిహత్నూర్‌లలో మాత్రమే యీ బస్సు ఆగుతుంది ఈ బస్సు కామారెడ్డి వద్ద 15 నిమిషాలు, నిర్మల్‌లో 30 నిమిషాలు ఆగుతుంది. ఈ డిలక్సు బస్సు హైద్రాబాదులో మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి ఆదిలాబాదుకు సాయంత్రం 7-45 గంటలకు చేరుతుంది. ఆదిలాబాదు నుంచి తిరిగి వచ్చే బస్సు మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి రాత్రి 9.45 నిమిషాలకు హైద్రాబాద్ చేరుతుంది. ప్రస్తుతం యీ రెండు ప్రాంతాల మధ్య డిలక్సు బస్సు సర్వీసు లేదు.

స్థానిక పరిపాలన శాఖ పద్దుల ప్రతిపాదన

హైదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కై రు. 10 లక్షల గ్రాంటు

హైద్రాబాద్, మార్చి 10

రాష్ట్రముఖ్యమంత్రి పదవిని నేడు శాసనసభలో స్థానిక పరిపాలనా శాఖ పద్దులు ప్లానింగు మంత్రి శ్రీ పి రంగారెడ్డిచే ప్రతిపాదింపబడినవి.

ఈపద్దులో హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కై రు. 10 లక్షలు తెలంగాణా ప్రాంతంలోని ఇతర నగర పట్టణ మున్సిపాలిటీలకై రు. 475 వేలు స్థానిక సంస్థలకై రు. 80 లక్షలు కలవు. ఈస్థానికస్వపరిపాలనా సంస్థల ఉద్యోగుల వేతనములసవరింపుదృష్ట్యా పెరిగిన వ్యయాన్ని పురస్కరించుకొని ఈడబ్బు ప్రతిపాదింపబడినది. హైద్రాబాదు సికింద్రాబాదు నగరాలు సంలీనము చేయబడి ఒకే కార్పొరేషన్ రూపొందించబడినందున పౌర సౌకర్యాలు ఇతోధికంగా కల్పించుటకు గాను కార్పొరేషన్ ఆర్థికస్థితిని చక్కబరచుటకు రు. 10 లక్షలు ఇవ్వబడుతున్నదని ప్లానింగుమంత్రి తెలిపారు.

నాశిరకం ఎద్దుల నిర్వీర్యంచేసే ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 9

నాశిరకం ఎద్దులవల్ల నాణ్యమైన ఎద్దులు అవులు ఉత్పత్తి కాకుండా పోయే ప్రమాదం ఉన్నదని అందువల్ల మూడవ ప్రణాళికలో ఇట్టిఎద్దుల పెద్దపెట్టున నిర్వీర్యంచేసే పథకం చేపట్టబడగలదని నేడు లోకసభలో కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి తెలిపారు.

రాష్ట్రపతిఅధికారాలు

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 10

రాజ్యాంగాన్ని సవరించాలని కోరుతూ ఐదుబిల్లుల్ని యీవేళ రాజ్యసభలో ప్రయివేటుసభ్యులు ప్రతిపాదించారు. వీటిలో నాల్గుబిల్లుల్ని శ్రీ భూపేశ్‌గుప్త, ఐదోబిల్లును శ్రీ సుధీర్ ఘోష్ (స్వ) ప్రతిపాదించారు.

కేంద్ర మంత్రిమండలి సిఫార్సుల్ని రాష్ట్రపతి పాటించాలంటూ శ్రీ భూపేష్‌గుప్త బిల్లులో ఉంది. పార్లమెంటుఉభయసభలూ మెజార్టీబలంతో హాజరైనవారిలో మూడింట రెండు వంతులమంది ఆమోదబలంతో రాష్ట్రపతి మంత్రిమండలిసిఫార్సుల్ని ఆమోదించవలదని కోరితేతప్ప రాష్ట్రపతి ఆసిఫార్సుల్ని పాటించాలన్న శ్రీ భూపేశ్ గుప్త బిల్లులోని అంశం. ఉద్యోగులనమ్మెనుని నిషేధిస్తూ ఆర్డినెన్స్ జారీచేసే అధికారం రాష్ట్రపతికి ఉండరాదని కూడా ఆయన తన బిల్లులో ప్రతిపాదించారు. న్యాయమూర్తుల నియామకం విషయంలో రాష్ట్రపతి మంత్రిమండలి సిఫార్సుల్ని బట్టికాక ప్రధానన్యాయమూర్తి, తదితర న్యాయమూర్తుల అభిప్రాయాలనే పాటించాలనికూడా శ్రీగుప్త సూచించారు. ఈవిషయంలో న్యాయమూర్తులకు,రాష్ట్రపతికి అభిప్రాయభేదాలు వస్తే సుప్రీంకోర్టు విషయంలో పార్లమెంటును. హైకోర్టు విషయంలో రాష్ట్ర శాసనసభను సంప్రదించాలని కూడా సూచించబడింది. రాష్ట్రపతి వేతనాన్ని 10వేలనుండి రు. 2500కు గవర్నరు వేతనాన్ని రు. 5500నుండి రు. 750కు తగ్గించాలని శ్రీ గుప్త కోరారు.

శ్రీ భూపేష్‌గుప్త తెచ్చిన యితర బిల్లుల్లోని అంశాలు ఇవి:

ఎవరుగానిరాష్ట్రపతిపదవికి రెండోసారి పోటీచేయరాదు. ఎం.పి.గాని, ఎం.ఎల్.ఏగాని శిక్షింపబడితే కూడా రాష్ట్రపతి వాటిని తగ్గించవచ్చు లేదా రద్దుపరచవచ్చు; 40మంది ఎం.పి.లు గాని, 25మంది ఎం.ఎల్.ఏలుగాని దరఖాస్తుపెట్టి శిక్షతగ్గింపును లేదా రద్దును కోరితే రాష్ట్రపతి పరిశీలించాలి; మద్రాసు రాష్ట్రంపేరు తమిళనాడు అని మార్చబడాలి.

శ్రీ సుధీర్ ఘోష్ తనబిలులో యూనియన్ ప్రత్యామ్నాయ అధికార భాషగా ఇంగ్లీషును నిర్ణయించాలని కోరారు.

పండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు. ఫోన్ నెం. 4890.

హైద్రాబాద్, మార్చి 10

బంగారం	148.00
అశోక్ చీపులు	143-25
నవరన్	92-00
వెండి 100తు.	249-50
చిల్లర	2-47

ఇండియా-అమెరికా బెలూన్ ప్రయోగాలు

హైద్రాబాదిలో బేగంపేటనుంచి

మద్రాసు, మార్చి 10

ఇండియా - అమెరికాలు పరిశోధనల నిమిత్తం జాయింటుగా బెలూన్‌లను వదలడానికి ఏర్పాటు చేసుకొన్న ఒక కార్యక్రమాన్ని అనుసరించి ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒక్కొక్క దేశము వంతుకు 20చొప్పున బెలూన్‌లను వదలిపెడుతున్నాయి. ఇది హైదరాబాదులో బేగంపేట విమానాశ్రయమునుంచి జరుగుతున్న ది. భూమధ్యరేఖ ప్రాంతములో వాయు ప్రవాహాలు ఏవిధముగా ఉన్నవో తెలుసుకొనేటందుకు జరుగుతున్న పరిశోధన ఇది. ఇది జాయింటు కార్యక్రమము కనుక,పరిశోధనా ఫలితాలను ఉభయ దేశాలు పరస్పరం తెల్పుకొంటాయి.

ఈ కార్యక్రమములో అమెరికా తరపున శ్రీచార్లెస్ డబ్ల్యు. చాగ్నన్ అనే రిసెర్చ్ ఇంజనీరు పాల్గొంటున్నారు. బెలూన్ ప్రయోగాలు శ్రీ డోనాల్డు డబ్ల్యు. ఎగోవ్ అనే అమెరికన్ ఇంజనీరు డైరెక్షను క్రింద జరుగుతాయి. ఈయన అమెరికాలో ఒక కంపెనీ తాలూకు ఇంజనీరు. బెలూన్ ప్రయోగాలను డైరెక్టు చేయడము కోసము ఆయన్ని అమెరికా ప్రభుత్వము కాంట్రాక్టుమీద పంపించింది.

అమెరికన్ దళములో 15 మంది ఉంటారు. వారిలో ఒకాయన పేరు డాక్టరు రామంద్ర, పి. కరందికర్. ఆయన కేంబ్రిడ్జిలో (అమెరికా) ఉన్న అమెరికా విమానదళము తాలూకు పరిశోధనాలయములో భౌతికశాస్త్రవేత్త. డా॥ రామచంద్ర బొంబాయి రాష్ట్రము కుందైలో జన్మించారు. 1956 లగాయతు అమెరికాలోనే ఉంటున్నారు.

అమెరికన్ శాస్త్రవేత్తల బృందం ఫిబ్రవరి 23వ తేదీన న్యూఢిల్లీలో చేరుకున్నది వీరు ఏప్రిల్ నెలాఖరు వరకు ఇండియాలో ఉండాలను కొంటున్నారు.

అమెరికన్లు అడ్డెకు తీసుకొన్న ప్రయివేటు ఇండియన్ విమానాలు ఈ బెలూన్‌ల గమనాన్ని కనిపెడుతుంటాయి బెలూన్‌లను తిరిగి నేలకు రప్పించి జాగ్రత్తపెట్టే పూచీ ఈ కార్యక్రమములో పాల్గొనే భారత శాస్త్ర వేత్తలది.

అమెరికన్ శాస్త్రవేత్తలతో భారత శాస్త్రవేత్తల సహకారము కోసము ఇండియా ప్రభుత్వము నలుగురు శాస్త్రవేత్తలను ఏర్పాటు చేసింది. ఈ బృందము నాయకుడైన ప్రొఫెసర్ ఎం.జి.కె. మేనన్, తాతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ సంస్థలో, అణుశక్తి విభాగములో పనిచేస్తున్నారు. మిగిలిన భారత శాస్త్రవేత్తల వివరాలు ఇవి: ప్రొఫెసర్ కె. ఆర్. రంగనాథన్ (ఫిజికల్ రిసెర్చ్ లేబొరేటరీ, అహమ్మదాబాద్): గ్రూప్ కెప్టెన్ బి. కె. సేన్ గుప్త (ఇండియన్ విమాన దళములో మిటియరాలజీ శాఖ డైరెక్టరు. ఆయన ఈ బృందములో ఇండియా రక్షణమంత్రి వర్గం ప్రతినిధిగా పాల్గొంటున్నారు. డాక్టరు ఎస్. ముల్ (ఇండియన్ మిటియరాలాజికల్ డిపార్టుమెంటులో డిప్యూటి డైరెక్టరు జనరల్.)

తాండూరు సమితిచేకొత్త రోడ్డు నిర్మాణము

తాండూరు, మార్చి 10

హైద్రాబాదు జిల్లా తాండూరు పంచాయతీ సమితి తాండూరునుంచి పెద్దేమల గ్రామంవరకు 8 మైళ్ళ పొడవు రోడ్డునిర్మాణంపనిని చేపట్టింది. ఈరోడ్డుకోసం ప్రజలుఎంతోకాలముగా తపించిపోతే ఆకోర్కె యిప్పటికి నెరవేరుతోంది రోడ్డు నిర్మాణానికివీలుగా ఒక ఎకరం మాగాణిభూమిని వదులుకొన్నమ్మని ముద్దారం గ్రామనివాసి శ్రీ లక్ష్మారెడ్డికి జిల్లా కలెక్టరు, జిల్లాపరిషత్ అధ్యక్షుడు ఎంతగానో నచ్చచెప్పగా చివరికి ఆయన అందుకంగీకరించారు. నాలుగు నెలలవరకు ఇవ్వకుండా ఆయన అభ్యంతర పెట్టిన ఈ భూమి ఖరీదు ఎకరం రు. 1600లు చేస్తుంది. త్వరలోనే రోడ్డు నిర్మించే పని అయిపోతుందని ఆశించబడుతోంది.

మహబూబునగరం జిల్లాలో ఆదర్శగ్రామం

హైద్రాబాద్, మార్చి 10

మహబూబునగరం జిల్లా కల్వకుర్తి తాలూకులోని మిడ్జిలి ఆదర్శ గ్రామంగాను, అలంపురం గ్రామ స్థాయి కార్యకర్త శ్రీ డి మోతి ఆదర్శకార్యకర్తగాను నిర్ణయింపబడినారు.

జోగిపేటలో భిక్షుకుల సహకార సంఘం

చాపలల్లకం పరిశ్రమకై ఏర్పాటు చేసుకోబడింది

హైద్రాబాద్, మార్చి 10

మెదక్ జిల్లా జోగిపేటలో కొంతమంది భిక్షుకులు చాపల తయారీ పరిశ్రమ నెలకొల్పేందుకు ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారని నేడు బడ్జెట్‌పై చర్చ సందర్భంగా (సహకార శాఖ పద్దులు) జోగిపేటకు చెందిన స్వతంత్ర సభ్యుడు శ్రీ బసవ మాణయ్య చెల్లడించారు.

భిక్షుకులు నెలకొల్పిన యీ సహకార సంస్థను రిజిష్టరు చేయటంలోను దానికి, ఋణ సహాయం పొందే అర్హత కల్పించడంలోను ఆలస్యం జరుగుచున్నదని ఆయన అన్నారు.

జోగిపేటలో 80 మంది భిక్షుకులు చాపలు తయారు చేసే పరిశ్రమ నెలకొల్పేందుకు ఒక సహకార సంఘాన్ని యేర్పాటుచేశారు. ఈ సంఘం రిజిష్టరు అయి ఋణసహాయం పొందే అర్హతను సంపాదించేందుకు ఆరు నెలలనుంచి ప్రయత్నించటం జరుగుచున్నది కాని అది యింతవరకు ఫలించలేదు.

ఈ విధంగా ఆలస్యం జరగటం వారిని బాధించటమేనని శ్రీ బసవ మాణయ్య చెబుతూ ప్రభుత్వం భిక్షుక వృత్తి పోవాలని కోరుకొంటున్నదానికి యీ భిక్షుకులు యీ విధంగా తమ వృత్తిని విసర్జించ నిశ్చయించుకొని ముందుకు వచ్చి బ్రతుకు తెరువుకు చాపల తయారీ పరిశ్రమను నెలకొల్ప సంకల్పించారన్నారు. —

మాస్టర్ తారాసింగ్

అమృతసర్, మార్చి 10

శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటి అధ్యక్షునిగా మాస్టర్ తారాసింగ్ నేడుఏకగ్రీవంగా ఎన్నికైనాడు.

నగర వార్తలు

ఎన్.జి.ఓల సంఘ నగరశాఖ

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘం నగర శాఖ ఎన్నికలు యీనెల 6 వ తేదీన జరిగి యీదిగువ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ ఇ.వి. ఆర్.కె. అవధానులు (స్టేషనరీశాఖ-అధ్యక్షులు). శ్రీ డి. సుబ్బారావు (ఫిషరీస్-ఉపాధ్యక్షులు). శ్రీ వి. గోవిందరావు (పరిశ్రమలశాఖ-కార్యదర్శి). శ్రీమహ్మద్ అజాం (సి.ఎస్. పి డి- సహాయకార్యదర్శి). శ్రీరామచంద్రి రెట్టి (హైవేస్-కోశాధికారి).

పాఠశాలల ప్రజల విరాళాలు

హైద్రాబాద్, మార్చి 10

1959 డిసెంబరు నుండి 1960 నవంబరువరకు 15 పాఠశాలలలో పైతరగతులు తెరువడానికి మహబూబు నగరం జిల్లా ప్రజలు రు. 22,000 లు నగదు, 5 ఎకరాల భూమి బల్లలు ఇతర పరికరాలు కొన్ని సమర్పించారు.

బదరీనాథ్ పైచైనాకన్ను

కొత్తఢిల్లీ, మార్చి 10

బదరీనాథ్ వస్తుతః బౌద్ధ పీఠమని అందువల్ల చైనాదీనినిగూడాక్రాన్తయిము చేయవచ్చని ఒక రాజకీయ పక్షానికి చెందిన వారు సూచించినట్లు హోం మంత్రి శ్రీ శాస్త్రి నేడు లోకసభలో వ్రాత మూలకంగా తెలిపారు.

టెండర్ ప్రకటన

నాగార్జున సాగర్ ఎడమ కాలువ, ఆంధ్రప్రదేశ్

నాగార్జున సాగర్ ఎడమ కాలువకు సంబంధించిన యీ క్రింద యివ్వబడిన పనులకై రిజిష్టర్ కంట్రాక్టరులనుండి యింజనీయరింగ్ సంస్థల నుండియు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరాలు, టెండర్ పట్టికలు, స్పెసిఫికేషన్లు, ప్లాను వగైరా పబ్లిక్ వర్క్సుశాఖా మూపరింటెండింగు ఇంజనీరు నాగార్జున సాగర్ ఎడమ కాలువ సర్కిల్, మిర్యాలగూడ కార్యాలయంనుండి క్రింద యివ్వబడిన పనుల సెట్టు 1కి అమ్మకపు పన్నుతోసహా రు. 16-32లు, బ్యాంకు డ్రాఫ్టు పే అండ్ అకౌంట్సు ఆఫీసర్-2. విజయపురి-ఉత్తరము-నకు డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి 28-8-61 తేది నుండి కార్యాలయము పనిచేయు దినములలో ఉదయం 11 నుండి సాయంత్రం 4-30 గం. వరకు పొందవచ్చును.

టెండరు పత్రాలు కోరుతూ వచ్చే దరఖాస్తులు పై కార్యాలయమునకు 28-8-61 తేదిలోగా చేరవలెను. బ్యాంకు డ్రాఫ్టు లేకుండా వచ్చిన దరఖాస్తులు రద్దుచేయబడును.

టెండర్లు స్వీకరించు ఆఖరు తేది. 6-4-1961 3 గంటల వరకు. అదేరోజున టెండర్లు 4 గం. లకు తెరువబడును.

వ. నెం.	పని వివరము	పనిపూర్తి కావలసిన గడువు	బయానా ధనం	సెక్యూరిటీ డిపాజిట్ అగ్రిమెంట్ బాండుపై సంతకం చేయునప్పుడు దాఖలు చేయవలసిన ధనం
1.	26వ మైలులో 1339 వ చేనువద్ద అండర్ టనల్.	24 నెలలు	11,489	11489
2.	30వ మైలులో 1581 వ చేనువద్ద అండర్ టనల్.	18 నెలలు	5,282	5,282

టెండర్లు వంపువారు యీ క్రింద వ్రాసిన పత్రాలు దాఖలు చేయగోరుచున్నాము.

1. కన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్
2. టెండరు యిచ్చిన వారివద్ద పనిచేయుచున్న మెషినరీ లిస్టు
3. ఇదివరలో పూర్తిచేసిన పనులు, ఆ పనియొక్క గడువు
4. టెక్నికల్ పనివారు ఉన్నలిస్టు మొత్తము విలువ

సం. బి. సత్యనారాయణ

సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎన్. ఎస్. పి. ఎల్. బి. సి.

మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా.

సిటీ మున్సిపాల్టీ జనగామ

ప్రకటన

జనగామ సిటీ మున్సిపాల్టీయేరియాలో ఆస్తి యిట్యాక్సు చట్టరీత్యా విధించబడును. కాబట్టి పైట్యాక్సు విధించడములో యెవరికైన అభ్యంతరము వున్నయెడల లిఖిత పూర్వకముగా (10) పది ఏప్రిల్ 1961 తేదిలోగా లిఖిత పూర్వకముగా పై మున్సిపాల్టీ ప్రెసిడెంట్ గారికి అభ్యంతరాలు అందజేయవలెను. ఇతర వివరములు రేట్లు మొదలగునవి తెలుసు కోదలచిన మున్సిపల్ ఆఫీసులో తెలుసుకోవచ్చును.

ఇట్లు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

సిటీ మున్సిపాల్టీ జనగామ.

నేటి రాత్రి

ఇంపైన పాటలు, మహత్తర సన్నివేశములుగల ఉత్తమ పౌరాణిక చిత్రము

శ్రీ రాజరాజేశ్వరీ ఫిల్మ్స్:

ఉషా పరిణయం

తా: ఎస్. వి. రంగారావు, జమున, రేలంగి, టి ఎల్. కాంతారావు, రాజనాల, ముక్కామల, సూర్యకళ, కన్నాంబ, మీనాకుమారి.

రాయల్-హైద్రాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

8 ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

మరియు

మార్కండేయ వరంగల్. శ్రీప్రభాత్ నిజామాబాద్. నాగేశ్వర్ కొత్తగూడెం. రోజ్ కరీంనగర్.

రాధాకృష్ణ మహబూబ్‌నగర్. జైహింద్ సూర్యాపేట. ప్రేమ్ నల్గొండ.

(Trupix) —ఈస్టు ఇండియా రిలీజ్.

నేటి రాత్రి

వేలం ప్రకటన

హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్‌గార్లు నెం. C2/84966/60 తేది మరియు నెం. C2/84966/60 తేది 10-8-61 నెంబర్లలోని ఉత్తరువుల ప్రకారము, పూర్వపు హైద్రాబాద్ ప్రభుత్వపు మాజీ మంత్రి శ్రీ మీర్ లాయక్ అలీ యొక్క దిగువ పేర్కొనబడిన వాటాల అమ్మకమునకు నన్ను రిసీవర్‌గా నియమించియున్నారు. కావున నేను దిగువ ప్రకటనల జారీచేయుచున్నాను.

హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ ఖాయపరుచుటను బట్టి సెక్షన్ 60 మరియు ఆర్డర్ XXI రూల్ 46 మరియు 52 సి. పి. సి. తో కలిపి చదువబడే 1922 ఇండియన్ ఇన్‌కంటాక్స్ చట్టము సెక్షన్ 46 (2) ప్రకారము హైద్రాబాద్ జిల్లాకలెక్టర్ మరియు జిల్లామేజిస్ట్రేట్ చే 12-1-1960 మరియు 6-1-61 తేదీలలో ప్రచురించబడిన వాటిప్రకారం శ్రీ మీర్ లాయక్ అలీచే వసూలుకావలసియున్న ఇన్‌కంటాక్స్ బాకీల గురించి, దిగువపేర్కొనబడిన కంపెనీలలో శ్రీ మీర్‌లాయక్ అలీకి గల దిగువ వాటాలను 27-8-1961 ఉదయం 10-0 గం॥ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఇన్‌కంటాక్స్ బాకీలు) ఇన్‌కంటాక్స్ ఆఫీసు, చిరాగ్ అలీలేన్, ఆబిడ్ రోడ్ హైద్రాబాద్ నందు బహిరంగ వేలములో అమ్మబడును.

వరుస సంఖ్య	కంపెనీ పేరు	వాటాల సంఖ్య	ప్రత్యేక నెంబర్లు	మొత్తము
1.	నిర్వూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్: హైద్రాబాద్	పూర్తిగా చెల్లించబడిన రు. 10/- విలువగల 6210-	1256212 నుండి 1262421	రు 68100/-
2.	సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్: హైద్రాబాద్	రు. 10/- విలువగలవి సాధారణవాటాలు 100-	580956 నుండి 580455	రు. 1 000/-
		రు. 10/- విలువగల బోనస్ వాటాలు 100-	637455 నుండి 637549	రు. 1,000/
3.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్:	ఎ. ఎస్. రు. 100/- విలువగల వాటాలు: 100-	27191 నుండి 27290	రు. 10,000 ఎ. ఎస్. లేక రు. 8572/- బి. జి.

ఇతర పూర్తి వివరములు దిగువ సంతకము చేసిన వారినుండి: 304 గగన్‌మహల్ రోడ్, దోమల్‌గూడ, హైద్రాబాద్ నందు ప్రతిరోజు ఉదయం 7-30 నుండి 10-0 గం॥ మధ్యన పొందవచ్చును.

(సి. కొండయ్య)

రిసీవర్ - అడ్వకేట్ & స్టాండింగ్ కౌన్సిల్

ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్, హైద్రాబాద్.

అమ్మకపు నిబంధనలు:

(1) పాట పాడదలచినవారు వే